వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 31, డిసెంబర్ 2022 | 16 పేజీలు

## తెలంగాణ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి




2లో...



2 లో..

# మినీ మేడారంపై నిర్లక్ష్యమెందుకో..?

- దేవతల గద్దెల అభివృద్ధిని పట్టించుకోరా ..?
- చలువపందిళ్ళ ఏర్పాటు చేయని అధికారులు
- ఎండల్లోనే దేవతలను దర్శించుకుంటున్న భక్తులు
- ఆలయం ఆవరణ చుట్టూ విద్యుత్ దీపాల ఏర్పాటు లేదా..?

**తాడ్వాయి, ప్రభాతవార్త :** కోట్లాది మంది భక్తులకు కొంగుబంగారమైన మేడారం మినీ జాతరపై నిర్లక్ష్యమెందుకని భక్తులకు ప్రశ్నిస్తున్నారు. మినీ జాతర ఇంకా నెలరోజులు కూడా లేకపోవడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఏడు శాఖల అధికారులు చేపట్టే పనులు నెలల వ్యవధిలోనే చేపడతార అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా సమ్మక్క సారలమ్మల గద్దెలపై చలువ పందిళ్ళు ఏర్పాట్లు చేయకపోవడం ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అద్ధం పడుతుందని అంటున్నారు. ఎండలోనే భక్తులు దేవతలను దర్శించుకోవాల్సి వస్తుంది.



2 లో..

# రైల్వే భూం ఫట్

- కోట్ల రూపాయల భూమిని కాజేసిన బడావ్యాపారులు
- దారిని మూసి.. గోడ ఏర్పాటు
- కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు
- హద్దులు చెరిపేస్తున్నారు
- ప్రభుత్వ భూములకు ప్రైవేటు పట్టాలు
- సర్వేయర్లు, తహసీల్దార్ల కుమ్మక్కు... వ్యాపారులకు ధారాదత్తం
- ప్రభుత్వానికి పంగనామాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** డబ్బుకోసం అధికారులు బరితెగిస్తే ఏదైనా చేయగలరని రుజువు చేస్తున్నారు... వ్యాపార వేత్త విసిరే కాసులకు కక్కుర్తిపడిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను అప్పనంగా వారి చేతుల్లోపెడుతున్నారు. కాసులుంటే చాలు ఉద్యోగం పోయినా పర్వాలేదు అనే మొండిధైర్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం తుంగలోతొక్కి ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. ప్రాణం మీదకు వచ్చినప్పుడు రాజకీయనాయకులను పావులుగా వాడుకుని కొలువులను కాపాడుకుంటున్నారు. వివరాల్లోకి వస్తే.... వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోని చల్లా గోదాముల సమీపంలోని సర్వే నంబర్ 85లోగల భూమిపై అధికారుల స్పందన కరువైంది.

## అభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యం చేయడం తగదు

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ

2లో...



## మైనర్‌బాలికపై అత్యాచారం.. జనగామ కోర్టు సంచలన తీర్పు

2లో...

## అభివృద్ధి పనుల పురోగతిపై సమిష్టిగా కలిసి పనిచేయాలి

- వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ అధికారులతో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, సెగ్రిగేషన్ షెడ్స్, వైకుంఠధామాలు, నర్సరీలు, మల్టిలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ మూడు వరుసల్లో పక్కాగా ఉండాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని ఎన్ని కిలోమీటర్లు నుంచి పనులు, వివరాలు, గ్రామాల వారీగా బోర్డులు రాయాలని అన్నారు.



2లో...

# మినీ మేడారంపై నిర్లక్ష్యమెందుకో..?

మొదటిపేజీ తరువాయి...

మొదటిపేజీ తరువాయి...వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటివారంలోనే నిర్వహించే మినీ మేడారం ఉంచకొచ్చింది. జాతర పనులు ఐటిడిఏ పీవోచే బాధ్యతలు అప్పగించారు. ఇటీవల నిర్వహించిన సమీక్ష సైతం ఐదు శాఖల అధికారులను ఆదేశించారు. అయినప్పటికి ఆయా శాఖల అధికారుల్లో కదలికలు లేకుండా పోయింది. గద్దెల చుట్టూ గల ఆలయానికి విద్యుత్ లైట్ల ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. దేవాదాయ శాఖ ఈవో పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదేవిదంగా అన్ని శాఖలకు ఆదర్శంగా నిలబడే దేవాదాయ శాఖ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తుంటే మిగతా శాఖల అధికారులు ఏ విధంగా ఉంటారో తెలుస్తుందని అంటున్నారు. జంపన్నవాగు వంతెనపై ఇరువైపులా జాలి లేకపోవడంతో దేవతల దర్శనానికి వచ్చే భక్తులు వాహనంలో వస్తున్నారు. వాహనాల రద్దీ పెరగడంతో వాహనాలలో వచ్చే భక్తులు జంపన్నవాగు దగ్గరికి రాగానే వాహనాలు ఎదురు ఎదురుగా



రావడంతో వంతెన దాటి అదుపు తప్పి పోయి వాగులో పడుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా జంపన్నవాగు వంతెనపై ఇరువైపులా జాలిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యం చేయడం తగదు

మొదటిపేజీ తరువాయి...

**చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం తగదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. మండలంలోని బాపునగర్ గ్రామాన్ని అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. స్థానిక పల్లె ప్రకృతి వనంతో పాటు నర్సరి కేంద్రం డంపింగ్ యార్డు, హరితహారం పనులను సందర్శించారు. వీటితో పాటు అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడీషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి క్రమంలో పోటీ పడాలన్నారు. పల్లె ప్రగతి పనులు హరితహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నర్సరీ కేంద్రాల్లో మొక్కల ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. నిత్యం వాటికి నీటిని అందించి కాపాడుకోవాలన్నారు. అంతే తప్పా మొక్కలు వాడిపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడి కేంద్రం నిర్వాహణ సమర్ధవంతంగా ఉండాలన్నారు. తమ యొక్క విధులను నెరవేరుస్తూ మెరుగైన సేవలను అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రకాష్, గ్రామ సర్పంచ్ మంగమ్మ, ఏపివో అరుణ, ఆర్ఐ స్వామి, పంచాయతీ కార్యదర్శి మాలతి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే భూాం ఫట్

మొదటిపేజీ తరువాయి...



కోట్ల రూపాయల విలువచేసే భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రైల్వే అక్వేషన్‌లో ఉన్న భూమికి పట్టా ఇచ్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడంలేదు.

**రైల్వేభూమి కబ్జా..:** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు భూ బకాసురులు దర్జాగా పాగావేసి వారి ప్రైవేటు స్థలం అనే విధంగా చదునుచేసి వాటిపై సర్వహక్కులు ఉండేలా రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకోవడంలో బడావ్యాపార వేత్తలు దిట్టగా మారారు. భూకబ్జాను రెవెన్యూ అధికారుల కనుసైగల్లోనే కబ్జా జరిగిందని మండలంలోని ప్రజలు చెప్పుకొస్తున్నారు.

**స్పందించని రెవెన్యూ అధికారులు..:** సర్వే నంబర్ 85లోని 33గుంటల భూమిపై నకిలీ పట్టా సృష్టించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. రెవెన్యూ అధికారులు కూడా భూమిపై ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు. గతంలో అనేక సార్లు సర్వేచేసిన అధికారులు భూమిపై ప్రైవేటు వ్యక్తులకు చెందిందా లేక రైల్వేకు చెందిదా అనే విషయంపై ఎలాంటి స్పందన లేదు. దీంతో కోట్ల రూపాయల విలువ చేసే భూమిని పక్కా ప్రణాళికతో గోదాముల నిర్వాహకులు కాజేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి కొంతమంది అధికారులు కూడా సహకరిస్తున్నారని పలువురు అంటున్నారు. ప్రస్తుతం రైల్వే అధికారులు మూడవ లైన్‌కోసం చేపడుతున్న సర్వేలో ప్రభుత్వ భూమిని తిరిగి తీసుకోవడానికి ప్రయత్నిస్తుండగా గోదాముల నిర్వాహకులు తమ భూమి అంటూ నకిలీ పట్టా సృష్టించారు. దీనికి రెవెన్యూ అధికారులు కూడా ఎలాంటి వివరణ ఇవ్వడం లేదు.

**కోట్లాది రూపాయల భూమిని కాజేసిన వ్యాపారులు..:** మండలకేంద్రంలోని




భూమికి రెక్కలొచ్చాయి... గతంలో ఎకరాల్లో ఉన్న రేటు ప్రస్తుతం గజాలలోకి చేరింది. సర్వే నంబర్ 85లోని 33గుంటల భూమి గజానికి సుమారు పదివేలు పలుకుతుంది. పెద్దమొత్తంలో భూమిని కాజేయాలని చూస్తున్న వ్యాపారులకు పలు శాఖల అధికారులు కూడా సహకరిస్తున్నారని సమాచారం. కోట్ల విలువ చేసే భూమిని కాజేయడానికి ప్రయత్నించిన రెవెన్యూ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆబాది భూములను కాపాడాల్సిన అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

**దారిని మూసి.. గోడను కట్టి...:** మండలకేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీవాసులు శ్మశాన వాటికకు వెళ్లడానికి దారి ఉండేది. ఈ దారి నుంచి ఎస్సీ హాస్టల్ విద్యార్థులు కూడా నడిచివెళ్లేవారు. వీరితోపాటు గ్రామానికిచెందిన రైతులు కూడా తమ వ్యవసాయ భూములకు ఈదారినుంచే వెళ్లేవారు. గోదాముల నిర్మాణం చేపట్టిన సమయంలో దారిని మూసి గోడను నిర్మించారు. దీంతో శ్మశాన వాటికకు చేరుకోవడానికి నాలుగు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దారిని కూడా కబ్జాచేసిన వ్యక్తులపై కనీసం చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. దారిని పునరుద్ధరించాలని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన లేదు.

**చర్యలు తీసుకుంటారా....:** పలు అక్రమాలకు తెరలేపిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటారా.... లేరా.. అని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎన్నో అక్రమాలకు పాల్పడిన విశ్రాంత వీఆర్వో నుంచి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వ భూమిని కాపాడి దారిని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. భూమిని కబ్జాచేసిన వ్యక్తులపై, కబ్జాకు సహకరించిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మైనర్‌బాలికపై అత్యాచారం.. జనగామ కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి...

**జనగామ, డిసెంబరు30 ప్రభాతవార్త :** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో జనగామ పట్టణానికి చెందిన బుగ్గసాయి(22) అనే వ్యక్తికి 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ జనగామ కోర్టు శుక్రవారం సంచలన తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం ఓ మైనర్ బాలిక తల్లి మందలించడంతో వారిమీద కోపంతో 2019, ఏప్రిల్ 21న ఇంటినుంచి వెళ్లిపోయింది. సదరు బాలిక రాత్రి జనగామ రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఖమ్మం వెళ్లేందుకు ట్రెయిన్‌కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలో రాత్రి 9గంటల ప్రాంతంలో జనగామ పట్టణంలోని గణేష్‌వాడకు చెందిన బుగ్గసాయి అనే హమాలీ కార్మికుడు ఆ బాలికకు మాయమాటలు చెప్పి అతడి ఇంటికి తీసుకవెళ్లి రాత్రంతా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈవిషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి మరుసటి రోజు ఉదయం ఆమెను జనగామ రైల్వేస్టేషన్‌లో వదిలివెళ్లాడు. బాలికను గమనించిన రైల్వేపోలీసులు ఆమెను జనగామలోని సఖి సెంటర్‌కు చేర్చారు. అనంతరం బాధితురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. కాగా, ఈ కేసులో విచారణ సాగించిన పోలీసులు తగిన సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టగా శుక్రవారం జిల్లా జడ్జి శైలజ నిందితుడికి 20ఏళ్లజైలు శిక్ష రూ.600జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చారు. ఈ కేసు విచారణలో కృషిచేసిన జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, కోర్టులైజెనింగ్ ఆఫీసర్ సారంగపాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.స్టీఫెన్, కోర్టు కానిస్టేబుల్ తిరుపతి తదితరులను డీసీపీ సీతారాం అభినందించారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై సమిష్టిగా కలిసి పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి...



పైన తెలిపిన అన్ని విషయాలు వారికి కేటాయించిన విధంగా విధులు నిర్వహించాలని, అందుకు ఎంపీడీవోలు, ఎంపీవోలు గ్రామ కార్యదర్శులు ఏపీవోలు సమిష్టిగా కలిసి పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఇంటి, నల్లపన్నులు నిర్దేశించిన లక్ష్యం, సమయంలోగా వసూలు చేయాలని అందుకు జీపీ సిబ్బంది ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో గుర్తించబడిన పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో గార్డెనింగ్, ఫ్లవర్ ప్లాంటేషన్, బోర్డులు, కలరింగ్ తదితర 12రకాల పనులను వారికి కేటాయించిన సమయంలోగా పూర్తి చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లక్ష్యాలను పూర్తిస్థాయిలో పనులు చేయాలని, అధికారులను ఆదేశించారు. గత వారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పిన విధంగా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించుటకు తాను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, ఎట్టిపరిస్థితుల్లో ప్రభుత్వం సూచించిన పనులను నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఎల్‌పీవో పార్థసారథి, వీడియయోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, సంబంధించిన శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి

ఇడబ్ల్యుఐడిసి చైర్మన్ శ్రీధర్‌రెడ్డి

**మహబూబాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ పాఠశాలలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ఇడబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృదికి కెసిఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తున్నదన్నారు. చిన్నారులకు విద్యను ప్రశాంతమైన, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ఉన్న పాఠశాలల మాదిరిగానే మారుమూల ప్రాంతాలలోని పాఠశాలలను కూడా అభివృద్ధి చేయడం జరుగుతున్నదన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఒక్కో పాఠశాలపై రూ.10 లక్షల నుండి రూ.30 లక్షల వరకు అభివృద్ధి పనుల కొరకు ప్రభుత్వం వెచ్చిస్తున్నదన్నారు. ప్రగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. జిల్లాలో 900 పాఠశాలలను మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద అభివృద్ధి చేసేందుకు నిర్ణయించి మొదటి విడతగా 316 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో 196 ప్రైమరీ, 42 యుపిఎస్, 76 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ శశాంక వెల్లడించారు. వీటి అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.45 కోట్లు వెచ్చిస్తున్నదన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ సిఇఓ రమాదేవి, డిఆర్‌డిఎ పిడి సన్యాసయ్య, డిఇఓ అబ్దుల్‌హై, ఆర్‌అండ్‌బి ఇఇ తానేశ్వర్, పిఆర్ ఇఇ సురేష్‌లతో పాటు పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# చదువుతోనే దేశా అబివృద్ధి

**–ఆర్‌డిఓ శ్రీనివాసులు**

**నర్సంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

చదువుతోనే దేశాభివృద్ధి చెందుతుందని దానికి గురువులే ప్రధాన భూమిక అని నర్సంపేట ఆర్‌డిఓ శ్రీనివాసులు అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మండల స్థాయి కృత్యా మేళా(టిఎల్‌ఎమ్ –టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) అభ్యాసన సామార్థ్యాలపై ఎగ్స్ బిట్స్ నిర్వహించారు. ఆగస్టు 15 నుంచి ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్(ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమ్రసీ) తొలిమెట్టు–మౌళిక భాషా గణిత సామర్థ్యాన్ని పెంపొందించుటకు అమలు చేయడం జరిగింది. దానిలో భాగంగా కృత్యా మేళా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 131 ఎగ్స్ బిట్స్ రావడం జరిగింది. తెలుగులో 34, ఆంగ్లంలో 33, గణితంలో 35, ఈవీఎస్‌లో 29 వచ్చాయి. కృత్యామేళంను ఆర్‌డిఓ సిహెచ్. శ్రీనివాసుల, ఎంపిపి మోతె కళావతి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికిషన్, ఎంఈవో రత్నమాల, ఎఫ్ ఎల్‌ఎన్ మండల కోఆర్డినేటర్ కొర్ర సారయ్య, మండల మానిటరింగ్ అధికారి గుడిపుడి రాంచందర్ ప్రారంభించారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ప్రతి ఎగ్స్ బిట్స్‌ను ముఖ్య అతిథులు తిలకించి ఉపాధ్యాయలను అభినందించారు. పట్టణంలో పాఠశాలలో 500 మంది




కృత్యామేళాలను తిలకించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ మండల కోఆర్డినేటర్ కొర్ర సారయ్య అధ్యక్షతన సభ నిర్వహించగా ఆర్‌డిఓ శ్రీనివాసు, ఎంపిపి కళావతి, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనకు కృత్య మేళాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయుల కృషి పట్టుదలతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అన్ని కృత్యమేళాల ప్రదర్శించిన ఎగ్స్ బిట్స్‌లలో 20 ఉత్తమ వాటిని ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎంలు వెంగల మురళి, వసుమతి, సుధారాణితో పాటు కృత్యా మేళా నిర్వహణ కమిటీ సభ్యులు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాపునగర్‌లో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

మండలంలోని బాపునగర్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి నెల 30న చేపట్టే దినోత్సవంలో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో చేపట్టిన సమావేశానికి గ్రామ సర్పంచ్ మంగమ్మ అధ్యక్షతన వహించారు. ఇందులో పాల్గొన్న డిప్యూటి తహసీల్దార్ మధుసుదన్ మాట్లాడుతూ పౌర హక్కుల యొక్క విలువతను తెలుసుకో



వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల ఐక్యతను చాటుతూ అంటరాని తనాన్ని నిర్మూళించాలన్నారు. భారత రాజ్యాంగ ప్రకారం కల్పించిన హక్కులు విధులను వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే కోర్టులను సంప్రదించాలన్నారు. దీనిపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ స్వామి, ఎంఎవో అనిల్‌కుమార్, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూర్‌వైజర్ మంజుల, పంచాయతీ కార్యదర్శి మాలతి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల పట్ల ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని మండల ప్రత్యేకాధికారి డీటీడీవో జహిరోద్దిన్ పేర్కొన్నారు. మండలం లోని నారక్కపేట గ్రామంలో సర్పంచ్ వక్కల మల్లక్క అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ముందుగా ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మరో వ్యక్తి పట్ల మర్యాదగా నడుచుకోవడంతో పాటు గౌరవించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. అంటరాని తనం అస్పృశ్యత నివారణ కోసం కులమతాలకు అతీతంగా ప్రతి వ్యక్తి బాధ్యతగా ముందుకు సాగాలని ఆయన కోరారు. రాజ్యాంగం పట్ల ఉండే పౌరహక్కులను సంబందిత శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవచ్చుని, తెలుసుకోవడం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు లోబడి ప్రతి పౌరుడు వ్యవహరించాలని ఆయన సూచించారు. మూఢ నమ్మకాలు, నిరక్షరాజ్యతను నిర్మూలించిన నాడే ప్రతి వ్యక్తి అక్షరాసౄతతో హక్కులను తెలుసుకోగలుగుతాడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలు పంపిణీ చేసిన కర్పోరేటర్‌లు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్ దేశాయిపేటలోని ప్రభుత్వ పాఠశాల పరసర ప్రాంతాల క్రైస్తవ కుటుంబాల ఆద్వర్యంలో నూతన సంవత్సరం సందర్బంగా నిరుపేద క్రస్తవులకు నూతన వస్త్ర పంపిణీ కార్యక్రమం నిర వ్రహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా స్థానిక కార్పోరేటర్ సురేష్‌కుమార్ జోషి, కావటి కవిత విచ్చేసి కేక్ కట్ చేసి ముందస్తుగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సాక్షరత్ అభియాన్ పై అవగాహన




**ముదిగొండ డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని న్యూలక్ష్మీపురంలోని కస్తుర్భాగాంధి బాలికల విద్యాలయంలో డిజిటల్ సాక్షరత్ అభియాన్ పై ఇంటర్ విద్యార్థునులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, ఈమెయిల్ వినియోగం, కంప్యూటర్ ఆపరేటింగ్ పై కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు మోరం వెంకటేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ బండారు ఇందిరా, సిబ్బంది కొట్టే సుహాసిన, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# ఇంటిపన్నులు వంద శాతం అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



గ్రామాల్లో నల్లా ఇంటి పన్నులు వంద శాతం వసూలు అయ్యేలా గ్రామ పంచాయతీ కార్యదర్శిలు నిరంతరం కృషి చేయాలని డివిజనల్ పంచాయతీ అదికారి వెంకటేశ్వర్లు ఎంపిడివో కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిచెత్తా పొడిచెత్తా ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. ప్రతి ఇంటికి ట్రాక్టర్ వస్తుంది. అందులో వేసే విధంగా చేయాలన్నారు. డంపింగ్ యార్డుల్లో వేసే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో వర్మీ కంపోస్టు తయారు చేసి గ్రామ పంచాయతీ ఆధాయం పెంచాలన్నారు. గ్రామాల్లో కరోనా వైరస్‌పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూడాలన్నారు. ప్రతి రోజు సానిటేషన్ చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదులు ధరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపివో శ్రీనివాస్, ఈసి రాజు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, రాజేంద్రప్రసాద్, వినోద్‌కుమార్, కొండాయిల్‌రెడ్డి, నవీన్‌కుమార్, రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేష్, సతీష్, ఎస్‌కే యాస్మిన్, ఎండి. రజియా, సరితా, మంజుల, సునిత, కవిత, పృద్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణ పోత్సహించవద్దు

**నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



కుల బహిష్కరణ ప్రోత్సహించవద్దని తహసీల్దార్ డీఎస్ వెంకన్న అన్నారు. మండలంలోని పనికర గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేంలోవ ఆరు మాట్లాడుతూ గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో ఉన్నత విద్యను అభ్యాసించి ఆర్థికంగా ఎదగాలని బాల్యవివాహాలు జరిపిస్తే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల దేశంలో ఎక్కువై నారని మీ ఫోన్‌లకు ఏమైనా లింకులు వస్తే వాటిని ఓపెన్ చేయకూడదని అలా చేస్తే మీ వ్యక్తిగత సమాచారంతో పాటు మీ బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బులు మొత్తం పోతాయని ఎవరైనా మీ ఆధార్ కార్డు అడిగితే ఇవ్వకూడాని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అయితే సమావేశంలో పాల్గొన్న మెజారిటీ దళితులు మా గ్రామానికి దళితబంధు వస్తుందా ఎప్పుడు ఇస్తారు ఇలా ఇస్తారు. ఎంత మందికి ఇస్తారు అంటూ ఆసక్తిగా అడగడంతో తహసీల్దార్ వివరణ ఇస్తూ దళితబందు పథకంలో ఎలాంటి పైరవీలు, దళారులు, ఉండకూడదని ప్రభుత్వం ఒక సైట్ ఓపెన్ చేస్తున్నదని త్వరలో అందరు దినిలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిక ప్రక్రిక పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఎంపిక చేయుటకు కలెక్టర్ నిర్ణయిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పింగిలి విజయమోహన్‌రెడ్డి, పోలీస్, ఐడిడిఎస్, వెలుగు, రెవిన్యూ, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ సంఘ ప్రతినిధి మంకాల యాదగిరి, యూపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు, అంగన్‌వాడి, ఆశా వర్కర్ అన్ని శాఖల అధికారులు గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి పరపతి మరియు సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



రెడ్డి పరపతి మరియు సంక్షేమ సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రెడ్డి ఫంక్షన్ హాల్ నెక్కొండ రోడ్ నర్సంపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరపతి సంఘం అధ్యక్షులు ఎర్రయాకుబ్‌రెడ్డి, సంక్షేమ సంఘం అధ్య క్షులు కంది గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు డా. అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, మరియు సంఘం సభ్యులు, వివిధ మండలాల వారిగా వచ్చిన రెడ్డి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు హాజరైనారు. మరియు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల రెడ్డి కులాల సభ్యులు హాజరైనారు.

# పరకాల వార్త

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ప్రతి మహిళా ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలి**

**దానికి కోసం మహిళలు స్వయం ఉపాధి మర్గాలను అందిపుచ్చుకోవాలి**

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

మహిళలు సాధికారత, స్వావలంబనలో భాగంగా మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట



నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలానికి చెందిన మంది, వర్ధన్నపేట మండలానికి చెందిన 25 మంది యువతులు, మహిళలకు ఆరూరి గట్టుమల్లు మోమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు ఉచిత బ్యూటిషియన్ శిక్షణ అందించి వారికి సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అరూరి రమేష్ పర్వతగిరి, వర్ధన్నపేట మండల కేంద్రలలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆసక్తి కలగిన యువతులకు మహిళలకు డిమాండు కలిగిన బ్యూటిషియన్ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ చైతన్యాన్ని కలిగి ఉండాలసి సూచించారు. మహిళలు తమకు తాముగా ఆర్థిక స్థిగి గతులను అభివృద్ధి పరుచుకోగలమన్న ఆత్మవిశ్వాసానిన్ని గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు యువతకు కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత బ్యూటిషియన్ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆయా మండలాల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం కేంద్రంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన వడ్లకొండ స్వాతి పురిటి నొప్పులతో బాదపడుతుండగా గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఆమెను హుటాహుటినా ఆసుపత్రికి తరళిస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో గమనించి సిబ్బంది వాహనాన్ని పక్కకు ఆపి ఈఎంటిఎం ఉపేందర్ ఫైలబ్ రవీందర్ సుఖప్రసవం చేయగా పండంటి ఆడ శిశువు జన్మించింది. సకాలంలో స్పందించి తల్లి బిడ్డలను వరంగల్ సీకేఎం ఆసుపత్రికి తరళించినట్లు 108 సిబ్బందిని కుటుంబ సభ్యులపై అధికారులు అభినందనలు తెలిపినట్లు 108 వాహనం ఈఎంటి ఎం ఉపేందర్ ఫైలబ్ రవీందర్ తెలిపారు.

## నేరాల నియంత్రణకు పాటుపడాలి

**- మామునూరు ఏసీపీ నరేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



పోలీసులు నేరాల నియంత్రణకు పాటుపడాలని మామునూరు ఏసీపీ నరేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది కిట్ల పరిశీలన, పోలీస్ స్టేషన్ భవనంతో పాటు పరిసరాలను పరిశీలించారు. 2022 సంవత్సరానికి గాను స్టేషన్లో నమోదు అయిన కేసుల గురించి ఆరా తీషారు, కేసుల నమోదు, విచారణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ల నుంచి స్టేషన్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలతో పాటు క్రైమ్ రేటింగ్ ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడకు ఇటీవల నూతనంగా పేయింటింగ్‌లు వేయడంతో ఎస్ఐ దేవేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తురకల సోమవారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని తురకల సోమవారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీవత్స కోట పాల్గొని మాట్లాడారు. పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగామన కలిగి ఉండాలని సూచించారు. శాఖ పరమైన సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజ్మీర కోమి, ఎంపిడివో సంతోష్‌కుమార్, సర్పంచ్ రేణుక పాల్గొన్నారు.

## దేవాదుల ప్రాజెక్టు పనులకు రైతులు సహకరించాలి

*రాయపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



దేవాదుల ప్రాజెక్టు కాలువ పనులకు రైతులు సహకరించాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో దేవాదుల ప్రాజెక్టు కాలువ పనుల మీద రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు కాలువ పనులకు రైతులు సహకరించాలని భూములు కోల్పోతున్న రైతులు అధైర్యపడోద్దని తెలంగాణ ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో మాట్లాడి త్వరగా ఇప్పిచ్చే ప్రయత్నం చేస్తామని హామి ఇచ్చారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, సర్పంచ్ పెండ్లి రజినీసుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట సుదర్శన్, రైతులు, అధికారులు, గ్రామ పెద్దతలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ బండారి రాజు**

*రాయపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*




నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ బండారి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 ఉదయం నుండి అర్ధరాత్రి ఎవరైనా మధ్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రిపుల్ రైడింగ్, హారన్ మోతలు, మితిమీరిన వేగం, కంట పడితే జైలుపాలు కావడం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్స్ నిర్వహిస్తామని అన్నారు. కోవిడ్ వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు విధిగా మాస్కులను ధరించాలని, సామాజిక దూరం పాటించాలని సూచించారు. అతిగా మధ్యం సేవించి ఘర్షణలు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే జరిమానాలు, కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్క రోజు ఆనందం కోసం మీ ప్రాణాలను మిమ్మలి నమ్ముకొని ఉన్న మీ కుటుంబ సభ్యుల, ఆనందాలను ఆదేశాలను నిరాశలుగా మార్చకండన్నారు. పర్మిషన్ లేకుండా సమయ పాలన లేకుండా డిజె సౌండ్స్, వాడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సమయ పాలన పాటించడం సక్రమంగా ఉండండి, సమస్యలను కొన్ని తెచ్చుకో కండన్నారు. ప్రజలు, యువతి, యువకులు, నూతన సంవత్సర వేడుకలను ఇంటి మధ్య ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక స్థాయి ఆయుపట్టు

**జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి**

*రాయపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక స్థాయి ఆయుపట్టు లాంటిదని జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ అధికారి డి.వాసంతి శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు భాష గణిత సామార్థ్యాల సాధనలో భాగంగా (టీఎల్ఎం మేలా) ప్రోగ్రాంను ఎంఫ్ఎల్ఎన్ మండల కోఆర్డినేటర్ పులి ఆనందం ఆధ్వర్యంలో టిఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన కృత్యమేళాలను ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి ఆమె వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక స్థాయి ఆయుపట్టు అని, ఈ దశలోనే విద్యార్థుల సామార్థ్యాలు పెంచేల ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో బోధనోపకరణాలను ఉపయోగించి పాఠశాలలను బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మాలోతు సారయ్య, జిల్లా డీసీఈబీ సెక్రటరి గారే కృష్ణమూర్తి, ఎంఈవో నోముల రంగయ్య, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిఐ, రాంచందర్, ఎస్ఎంసి చైర్మన్ ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణు, ఉమాదేవి, వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పట్టాభి, సమ్మారెడ్డి, శోభారాణి, కృష్ణమూర్తి, పద్మాతి, వెంకటేశ్వర్లు, రావుల భాస్కర్‌రావు, సిఆర్పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యతండాలో కృష్ణకాంత్ విగ్రహావిష్కరణ

*రాయపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్యతండా గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అద్యక్షుడు గుగులోతు జాజునాయక్ కుమారుడు కానిస్టేబుల్ గుగులోతు కృష్ణకాంత్, ఇటీవల మరణించగా శుక్రవారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యతండా గ్రామంలో ఏర్పాటు చేసిన కృష్ణ కాంత్ విగ్రహాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ ఆవిష్కరించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కంచనపల్లి వనజరాణి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ మునవాత్ అమ్మి మంజ్యానాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగా మణుగూరు పట్టణాన్ని ఆదర్శవంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తానన్నారు. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం కోసం కృషిచేస్తానన్నారు. ఈసందర్భంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.50లక్షల అంచనా వ్యయంతో త్వరలోనే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయన్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీకృష్ణావతారము

### -బలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా 8వ అవతారమైన శ్రీబలరామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీబలరామవతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. శ్రీబలరామవతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. కాగా శనివారం శ్రీస్వామి వారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



**-శ్రీకృష్ణావతారం విశిష్టత**

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల సందర్భంగా నేడు శనివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీకృష్ణావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా అవతరించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభఫలితాలను పొందుతారని పురాణాలలో ఉంది.



## రాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయడం సంతోషంగా ఉంది

**- 2022లో పోలీస్‌శాఖ సమర్ధవంతంగా పనిచేసింది**
**- జిల్లా వ్యాప్తంగా 5274 కేసులు నమోదు**
**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:




భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యటన విజయవంతం కావడం ఆనందాన్ని ఇచ్చిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతలు చేపట్టిన పనులు క్రైం రిపోర్టు విషయాలను 2022 ఏడాదిలో పోలీస్‌శాఖ సమర్ధవంతంగా పనిచేసిందని, అందుకు తనకు సహకరించిన ప్రతీ పోలీస్‌కు ధన్యవాదాలని అన్నారు.2022 ఏడాదిలో జిల్లావ్యాప్తంగా సుమారు 5274 కేసులు నమోదు అయ్యాయని, అందులో ఈ సారి గతంలో కంటే నేరాల శాతం తగ్గిందని అన్నారు. జిల్లాలో ప్రతీ ప్రాంతంలో సీసీ కెమేరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను



చేసి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3174 సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేరాల తగ్గుదలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నేరస్తుల ఆటకట్టిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది 17న మెడికల్ క్యాంపులను ట్రైబల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి తద్వారా 8950 కుటుంబాలకు వైద్యసేవలు అందించారన్నారు. జిల్లాలో 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 5274 కేసులు నమోదయ్యాయని, వాటిలో నేరాల తీవ్రత ఎక్కువగా ఉన్న కేసులు సుమారు 2319 నమోదు అయ్యాయని, జిల్లాలో మావోయిస్టులకు 46 మందిని అరెస్టు చేశామని అన్నారు. చోరీ కేసులు 474 కాగా 640 మందిని అరెస్టు చేయగా రూ.4,15,93,877 సొత్తు చోరీకి గురైందని, అందులో రూ.1,66,82,814 విలువైన సొత్తు రికవరీ చేశారని అన్నారు. గుట్కా కేసులు జిల్లాలో 110 నమోదు కాగా 203 మందిపై కేసులు పెట్టగా వారి నుంచి రూ.45,78,959 విలువైన గుట్కాను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ ఏడాది 1087 మంది జాబ్ వెరిఫికేషన్‌కు ధరఖాస్తు చేసుకోగా 857 మంది జాబ్‌లో జాయిన్ అయ్యారని, పాస్‌పోర్టు కోసం 5928 ధరఖాస్తులు రాగా 5879 వెరిఫికేషన్‌ను పూర్తి చేశామని అన్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న కేసుల్లో 106 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ ఇసుక తరలింపులో 158 కేసులు నమోదు కాగా గేమింగ్ యాక్టు కేసులు 163 వరకు నమోదయ్యాయని, గంజాయికి సంబంధించిన 49 కేసులు కాగా 108 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2374.995 కేజీల గంజాయి, రూ.4,74,99,900 విలువైన గంజాయి



స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆపరేషన్ ముష్కాన్, స్మైల్ ఆపరేషన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 81 మంది చిన్నారులను రక్షించామని, అందులో బాలురు 67 మంది కాగా బాలికలు 14 మందిని రక్షించామని తెలిపారు. షీటీం ఆధ్వర్యంలో 150 అవగాహన కార్యక్రమాలను చేపట్టి 120 కేసులను మోదు చేశామని అన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు, శాలువాలు వద్దు

**వృధా ఖర్చుల స్థానంలో ఒక మంచి పనికి ముందుకు రండి**
**నూతన సంవత్సరానికి ఒక కొత్త నిర్ణయం తీసుకోండి**
**ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రరరజలకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి**

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :



నూతన సంవత్సరం 2023సందర్భంగా తనను కలవటానికి వచ్చే వారు ఎవ్వరూ కూడా బొకేలు, శాలువాలు తీసుకురావద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇతర నేతలను, అధికారులను కలవటానికి వెళ్ళేటప్పుడు కూడా ఇదే విధంగా ముందుకు వెళ్ళాలని కోరారు. అలాంటి వృధా ఖర్చుల స్దానంలో విద్యార్ధులకు ఉపయోపడే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వాటి స్దానంలో విద్యార్ధులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్ల, అంగన్వాడీ పిల్లలకు మ్యాట్లు, చిన్న వాటర్ బాటిళ్ళు , ఇతరత్రా వాటిని అందించాలని కోరారు. రానున్న నూతన సంవత్సరం 2023 సందర్భంగా అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకొని అమలు చేయాలని కోరారు. నూతన సంవత్సరంలో పాటుగా జన్మదినాల సందర్బంగా ఇలాంటి సమాజ రహిత కార్యక్రమం చేపట్టడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్ధులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నరు. వివిధ కార్యక్రమాల సందర్బంగా కూడా ఇదే విధానాన్ని పాటించాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు ఈ దిశగా రానున్న జనవరి 1వ తేదీ నుండి నిర్ణయాన్ని అమలు చేసి జిల్లాలో వో సరికొత్త విధానానికి నాంది పలుకాలన్నారు. నాయకులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆయా పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.

## నిష్ణాతులైన అధ్యాపకులను నియమిస్తాం

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఆధ్వర్యంలో నడుపబడుతున్న డిగ్రీ కళాశాల యందు చదువుతున్న విద్యార్ధిని, విద్యార్థులకు అన్ని రకాల వసతులతో పాటు పౌష్టికరమైన ఆహారంతో పాటు, నాణ్యమైన విద్యబుద్దులు నేర్పించడానికి నిష్ణాతులైన అధ్యాపకులను నియమించడం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీవో గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని గురుకులం డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతున్న అతిధి అధ్యాపకుల డెమో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అతిధి పోస్టుల కొరకు ధరఖాస్తు చేసుకున్న వారందరిని క్లాసులలో విద్యార్థిని, విద్యార్ధులకు అన్ని సబ్జెక్టులలో ఉత్తమ ర్యాంకులు సాధించేలా ముఖ్యంగా భౌతికశాస్త్రం, తెలుగు, ఇంగ్లీష్, జువాలజీ, రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ సంబంధించిన వారిని ప్రత్యేకంగా డెమో ద్వారా పరిశీలించి వారి చాతుర్యాన్ని బట్టి అతిధి అధ్యాపకులుగా నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ డెమో ప్రక్రియ నిష్ణాతులైన నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, డెమో ద్వారా విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, వారి ప్రతిభ ఆధారంగా తప్పనిసరిగా వారికి నియామక పత్రాలు త్వరలో అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ మనిషా, రాజేశ్వరి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పనులను ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇప్పటివరకు చేసిన అభవృద్ధి పనులన్నీ ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో నివేదికలు తయారు చేయాలని అధికారులను కోరారు. నియోజకవర్గం లోని గ్రామాల వారీగా ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు, మరియు సంబంధిత పథకాల ద్వారా ఆయా గ్రామాలకు ప్రభుత్వంచే అందిన ఆర్థిక సహాయం



ఎంత? అనే నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, వడ్డీ లేని రణాలు, స్త్రీనిధి, మిషన్ భగీరథ మొదలగు అనేక పథకాల ద్వారా ప్రజలు వ్యక్తిగతంగా లేదా యూనిట్‌గా జరిగిన గ్రామాభివృద్ధి నివేదికలను తేల్చాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కృషితో ఎక్కువ స్థాయిలో మంజూరైన 69 గ్రామ పంచాయతీ నూతన భవనాలకు సంబంధించిన స్థలాల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేసి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. నిర్మాణంలో ఉన్నట్టి మహిళ సమైక్యల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించి రోడ్ల భవనాల నిర్మాణం మరియు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, మహిళ బిల్డింగుల నిర్మాణం ఇతరత్రా అభివృద్ధి పనుల కొరకు కేటాయించిన 190 కోట్ల రూపాయల నిధులను డిమాండ్ మేరకు సరైన క్రమంలో సద్వినియోగపరచి నిర్ణయించిన పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటీసీలు, ఎంపీడీవోలు, ఎంపీయంలు, ఎంపీఓలు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ మెలుకువలతో అన్నదాతలకు అధిక లాభాలు

**- జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్**

**నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖ సూచించే సాగులోని సస్యరక్షణ మెలుకువలను పాటిస్తే అన్నదాతలు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ముందుకు సాగవచ్చని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం కొండాపూర్, గోవిందాపూర్ గ్రామాలను పంట నమోదు సర్వే, పరిశీలనలో భాగంగా వరి, నారుమడులు, మొక్కజొన్న, మొరప పంటలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు సస్యరక్షణ మెలుకువలపై తగు సూచనలు చేశారు. వరి నారు పీకే ఏడు రోజుల ముందు గుంట నారుమడికి నాలుగు వందల గ్రామాల కార్బోఫ్యూరిన్ త్రీజి గులికలు ఇసుకలో కలిపి పలుసగా చల్లాలని అనంతరం నీరు ఉండేలా చూడాలని దీంతో కాండం తొలిచే పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృత్తి అధికంగా ఉందని దీని నివారణకు పంట మొదటి దశలో వేప నూనె ఒక లీటర్ నీటికి ఐదు మిల్లీ లీటర్ల ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో తామెర పురుగు నివారణకు నీలి రంగు జిగురు అట్టలు పది, పసుపు, తెలుసు రంగు అట్టాలు పది చొప్పున మిరప చేల్లలో అక్కడక్కడ ఏర్పాటు చేయాలని పురుగు ఉధృతి అధికంగా ఉంటే స్పేషేషాడ్ మూడు మిల్లీ లీటర్ల నీటిని



కలిపి పిచికారి చేసి వేప నూనె ఉపయోగించాలన్నారు. పంట సర్వే విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా ఏఇవోలు ఎప్పటికప్పుడు సమాచారం నమోదు చేసుకోవాలని ఆమె ఆదేశించారు. వీరి వెంట ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం, ఎఇవో భాస్కర్, సర్పంచ్ గూబ తిరుపతమ్మ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన సమార్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలి

**- డీఈవో వాసంతి**

**చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలు పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి అన్నారు. చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలిమెట్టు కార్యక్రమం మండల స్థాయి మేళ నిర్వహించారు. ఆయా పాఠశాలల నుండి ఉపాధ్యాయులు టీచింగ్ రూపొందించిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో వారిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యావిధానంలో ప్రాథమిక విద్య ఎంతో కీలకమన్నారు. దానికి అనుగుణంగా విద్యభోదన జరగాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. సులభమైన పద్దతిలో విద్యనందించడం ఎంతో మంచిదన్నారు. తరగతుల వారిగా ఉపాధ్యాయులు ప్రణాళికతో ముందుకు రావాలన్నారు. ఉపాధ్యాయులు పోటిపడుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు నోడల్ ఆఫీసర్ కొల్లూరి ఫ్లోరెన్స్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లయ్య, ఎస్ఐ తోట



మహేందర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి. రఫి, ఎంఇవో రత్నమాల, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సరళ, పాపమ్మ, రజిని, జ్యోతి, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రవీందర్‌రెడ్డి, భద్రయ్య, బాలాజి రావు, సురేందర్, కొమురయ్య, ఇంద్రయ్య, ఎస్ఎంసీ చైర్మన్లు సారంగపాణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం వినియోగంతో భోదన సులభతరం

**నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ఆగస్టు 15 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో టిఎల్ఎం వినియోగంతో భోజన సులభ తరం అవుతుందని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ అధ్యక్షతన తొలిమెట్టు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ దూలం మంజుల మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం పిఎల్ఎం మేళాను రైతు వేదికలో నిర్వహించినట్లు దీనిలో నోడల్ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఆయా సబ్జెక్టుకు ఒకటి చొప్పున దాదాపు 130 రకాల బోధన అభ్యాసన సామాగ్రి ఉపాధ్యాయులు ప్రదర్శించడం హర్షనీయమన్నారు. ఇలాంటి అద్భుతమైన సామ్నాగిరిని ప్రదర్శించడం అభినందనీయమని ఆమె ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యాభోధనలో టిఎల్ఎంను ఉపయోగిస్తూ అర్ధాంతరంగా బోధించాలని ఆమె తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సైతం ఈవిధంగా బోధిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకమైన నిఘూడతతో కూడిన విజ్ఞానాన్ని వెలికి తీయవచ్చున్నారు. అనంతరం సంబందిత కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయ టీములను జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంపిక చేసి వారికి విజేత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, నోడల్ అధికారి రామస్వామి, నిర్వాహణ అబ్జర్వర్లు, దుగ్గొండి మండలానికి చెందిన ఉపాధ్యాయులు నల్లబెల్లి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సమక్షంలో పలు పార్టీల నాయకులు బి.ఆర్.ఎస్‌లో చేరిక

**నర్సంపేట డిసెంబర్ 30 ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం 16వ వార్డు నుండి పలు పార్టీలకు చెందిన 120 మంది ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్‌లో చేరినారు. నర్సంపేట పట్టణంలోని ప్రతీ వార్డు నూతన సిసి రోడ్లు నిర్మాణం స్వచ్ఛత అండ్ పారిశుధ్యంతో పాటు రూపుదిద్దుకుంటున్న సందర్భంగా అందరి చూపు బిఆర్ఎస్ వైపు. సరైన నాయకత్వం లేని ప్రతిపక్ష పార్టీల్లో కొనసాగడం ఇష్టం లేకనే బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. సారధ్యంలో నర్సంపేట అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో గులాబీ జెండాకు ఉండగా ఉండాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఇతర నాయకులు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాదాసి రాధమ్మ, సరళ, అంకాలదర్శి, మహమ్మద్, జహారబేగం, పోగుల ప్రభుదాస్, సంకినేని కృష్ణ, ఆగరపు స్వామి, గణిపాక రవితేజ, బోడ లక్ష్మి, మహమ్మద్‌గౌస్, వలిబోడ రవి, పాస్టర్ ఇమ్మడి వెన్నెల, సంకినేని జయసుధ, బోడ లత, మహమ్మద్, యాకుబీ, బొట్టు అనూష, బొట్ల రమ, చిలుక సౌందరయ్య, బొట్ల యాకన్న, చిలక నర్సయ్య, బొట్ల కుమార్, పొనగంటి కొమురమ్మ, మాదాసి మమత, దుర్గం లలిత, స్థానపెల్లి, దేవేందర్, పొనగంటి జస్వంత్, మహ్మద్, బొలేషా, ములుక అశోక్, వడిచర్ల రమేష్ తదితరులు మొత్తం 120 మంది వివిధ పార్టీలను చేరారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని గిర్నిబావి శివాజీనగర్ గ్రామాల్లో శుక్రవారం పల్లె ప్రకృతి వనం వన నర్సరీ మొక్కలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన నర్సరీ మొక్కలను బాగా పెంచాలన్నారు. రాభోయే వర్షాకాలంలో రైతులకు అన్ని రకాల మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను బాగా పెంచాలన్నారు. నర్సరీ బ్యాగులలో మట్టిని బాగా నంపి మొక్కలను పెంచాలన్నారు. ఎన్ని రకాల మొక్కలను పెంచుతున్నారో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. కరోనా వైరస్‌పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, వినోద్‌కుమార్‌లు ఉన్నారు.

## విద్యార్థులకు సోలర్ దీపాల పంపిణి

**చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్తులకు సోలర్ వీది దీపాలను శుక్రవారం పంపిణి చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం నుండి మంజూరి అయినటువంటి దీపాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టాలన్నారు. రాత్రిపూట సోలార్ దీపాలు ఎంతగానో దోహదపడుతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సారంగపాణి, పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానించారు

**రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తారా**

**రాష్ట్రపతి దేశానికి ప్రథమ పౌరురాలు అయితే**

**గ్రామానికి సర్పంచ్ ప్రథమ పౌరురాలు కాదా**

**జిల్లా కలెక్టర్, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**పాలంపేట సర్పంచ్ దోలి రజిత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం**

**వెంకటాపూర్ మండల అధ్యక్షులు మేడబోయిన అశోక్,**

**జడ్పీటీసీ గై రుద్రమదేవి,ఎంపీపీ బుర్ర రజితల డిమాండ్**

*వెంకటాపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్ప పర్యటనకు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ అయిన నన్ను ప్రోటోకాల్ పాటించకుండా జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు అవమానించారని పాలంపేట సర్పంచ్ దోలి రజిత శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప కాటేజీల వద్ద సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మేడబోయిన అశోక్ అధ్యక్షతన శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ డా. మొగుళ్ల భద్రయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య లతో పాటు మండలంలోని సర్పంచులు హాజరయ్యారు. సర్పంచ్‌ని అవమానించిన అధికారులపై, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని తీర్మాణించారు. ఈ సందర్భంగా పాలంపేట సర్పంచ్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి దేశానికి ప్రథమ పౌరురాలు అయితే, తాను పాలంపేట గ్రామానికి ప్రథమ పౌరురాలినని, రాజ్యాంగం కల్పించిన హక్కును అధికారులు కాలరాచి తనను అవమానించారు. ప్రోటోకాల్ ప్రకారం తనను వేదిక పైకి ఆహ్వానించకపోవడం ఒక తప్పిదమైతే, శిలాఫలకం పై తన పేరు పెట్టక పోవకపోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. భారత రాజ్యాంగం 9వ భాగం ప్రకారం ( 73వ రాజ్యాంగ సవరణ 1992 ఆర్టికల్ 243 ) దేశానికి రాష్ట్రపతి ప్రథమ పౌరురాలు అయితే గ్రామానికి తాను సర్పంచ్‌గా ప్రథమ పౌరురాలినని సర్పంచి తెలిపారు. రాష్ట్రపతి రామప్ప కు వస్తున్నారని అధికారులు తనతో 12 రోజుల పాటు చాకిరి చేయించుకొని కనీప ప్రోటోకాల్ కూడా పాటించకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి రామప్ప సందర్శనకు వచ్చిన సందర్భంగా కనీసం ఆమెకు స్వాగతం పలుకేందుకు కూడా తనను హెలీప్యాడ్ దగ్గరకు పోనీయలేదని అన్నారు. దేవాలయం లో రాష్ట్రపతి పూజలు చేసే సందర్భంలో కూడా తనను ఆమెతో ఆలయంలోకి పోనీయలేదని తెలిపారు. జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత శిలాఫలాకం లో కనీసం తమ పేర్లను కూడా పెట్టలేదని ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే అధికారం వీరికి ఎవరిచ్చారని వారు అన్నారు. ప్రపంచం గర్వించే భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మేడబోయిన అశోక్, సర్పంచులు గట్టు కుమారస్వామి, జగన్మోహన్ రావు, పాముకుంట్ల భద్రయ్య, శనిగరపు రమా రమేశ్, కొయ్యల జయలక్ష్మీ భద్రయ్య, ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు హటియా నాయక్ పాల్గొన్నారు.



# రైతులు సమిష్టి కృషితో ఆర్థికాభివృద్ధి చెందాలి

**పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి**

**నాబార్డ్ డీజీఎం వి.ఎస్ శ్రీరాం**

**నాబార్డ్ డిడిఎం రవి చైతన్య**

*ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

రైతులు సమిష్టి కృషితో మంచి పంటల దిగుబడిని సాధించి ఆర్థికాభివృద్ధి చెందాలని నాబార్డ్ డీజీఎం వి.ఎస్ శ్రీరాం, డిడిఎం రవి చైతన్యలు అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో వాతావరణం నిర్ధారణ పథకం (సిపిపి) తో మరియు స్నేహ ఎఫ్‌పిఓను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాబార్డ్ డీజీఎం వి.ఎస్ శ్రీరాం, డిడిఎం రవి చైతన్యలు రైతులు వేసిన పంటలను పరిశీలించారు. ఎఫ్‌పిఓ కార్యక్రమాలు ఎలా జరుగతున్నాయని తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా వాతావరణ నిర్ధారణ పథకం (సిపిపి) పనులు ఎలా జరుగుతున్నాయి, ఆ పనుల్లో మాల్చింగ్, సోలార్ పంప్‌సెట్లు, సాయిల్ మ్యాచర్ యూనిట్ మరియు బోర్ వెల్ రీచార్జ్ పనులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహ ఎన్‌జిఓ సీఈఓ వి. వేణుగోపాల్, ఎన్‌జిఓ పీఎం పి. వెంకటేశ్వర్లు, స్నేహ ఎఫ్‌పిఓ సీఈఓ ఎస్‌కె చాంద్ పాషా, బి. రాజిరెడ్డి, ఎల్. రాజి రెడ్డి, బి. తిరుపతి, ఎం. మహేందర్ రెడ్డి, ఈ. ప్రవీణ్ మరియు సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయుటీఎస్

**రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం**

**పీఆర్టీయుటిఎస్ సంఘం సభ్యత్వం 75000**

**రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు**

*ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయుటిఎస్ సంఘం ముందంజంలో ఉందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో పీఆర్టీయుటీఎస్ సంఘం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు కణతల నాగేశ్వర్ రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 పీఆర్సీలో 30 శాతం పీఆర్సీ సాధించడం పీఆర్టీయుటిఎస్ తోనే సాధ్యమైందని అన్నారు. రూ. 398 వేతనంతో పనిచేసిన కాలానికి స్పెషల్ టీచర్స్ ఇంక్రిమెంట్ మంజూరీ చేయడం జరిగందని, సిపిఎస్ విధానం రద్దు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 2016 వేసవి సెలవుల్లో ఎండీఎం పథకం విధులు నిర్వహించిన టీచర్స్‌కు అర్జిత సెలవులు మంజూరీ చేయాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, అసోసియేట్ ప్రసిడెంట్ ధర్మయ్య, మండల ప్రధానకార్యదర్శి పలితియా తులసీరాం, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిజామోద్దీన్, చక్రధర్ రావు, అన్నపూర్ణ దేవి, కూరాకుల సమ్మయ్య, సక్రు, ప్రసాద్, కాసర్ల రమేష్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.







# ఆస్తి పంపకాల విషయంలో తండ్రిని కొట్టిచంపిన తనయుడు

*పాలకుర్తి, డిసెంబరు30 ప్రభాతవార్త :*

ఆస్తి పంపకాల విషయంలో తండ్రిని తనయుడు కొట్టిచంపిన ఘటన మండలంలోని ఈరవెన్ను గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన చిడిమండ్ల నర్సిరెడ్డి(57) గురువారం వ్యవసాయ పొలంవద్ద హత్యకు గురయ్యాడని వారు చెప్పారు. నర్సిరెడ్డికి ఇద్దరు కుమారులు రాజు,రమేష్‌లు ఉన్నారు. నర్సిరెడ్డికి ఏడు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఆస్తి పంపకాల విషయంలో గత కొంతకాలంగా గొడవలు జరిగాయని తెలిపారు. ఇద్దరికి ఆస్తి పంపకాలు జరగడంతో అన్నదమ్ముల మధ్య తరుచూ గొడవలుజరిగాయని మృతుడి భార్య ఇటీవల చనిపోవడంతో చిన్నకుమారుడు రమేష్ వద్ద ఉండేవాడని చెప్పారు. పెద్దవాడు రాజు తనకు అప్పులు పెరిగాయని ఇంటిని అమ్మడానికి గొడవపడుతుండేవాడని చెప్పారు. గ్రామంలోఅనేకసార్లు గొడవలు జరిగాయని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు నిర్వహించారని చెప్పారు. ఆస్తుల పంపకంలో అన్యాయం జరిగిందని పెద్దకుమారుడు రాజు తండ్రిని, తమ్ముడిని చంపుతానని పలుమార్లు బెదిరించాడని చెప్పారు. ఈనెల 28న పొలంలో నాటువేస్తుండగా రాజు తండ్రితో గొడవపెట్టుకున్నాడని, నర్సిరెడ్డి పొలంపనులు చూసేందుకు వ్యవసాయ బావివద్దకు వెళ్లగా రాజు తండ్రితో గొడవపడ్డాడని బురదలో పడేసి తలపై కొట్టిచంపాడని రమేష్ ఆరోపించాడని చెప్పారు. మృతుడి చిన్నకుమారుడు రమేష్ పిర్యాదు మేరకు హత్యనేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ చెప్పారు. ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్, స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

వ్యాపారులు తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సైదారావ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దుకాణాలలో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై డి సునీల్, వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులు పెరిగితేనే అదనపు ట్రిప్పులు

**- ఆర్టీసీ డిఎం సాయన్న**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులు పెరిగినట్లయితే అదనపు ట్రిప్పులు వేస్తామని నిర్మల్ జిల్లా ఆర్టీసీ డిఎం సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా దిలావర్‌పూర్ మండలంలోని కంజర్ గ్రామంలో నిర్మల్ డిపో ఆధ్వర్యంలో ప్రజలవద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బన్సపెల్లి, కంజర్ గ్రామాలకు రోజు 9 ట్రిప్పులు బస్సులు నడుపుతున్నామని, 70 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు, 42 మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను కూడా అందజేశామని అన్నారు. కానీ బస్‌పాస్‌లు ఉన్నవారే బస్సు ఎక్కుతున్నారని, మిగతా ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇకనైనా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని పేర్కొన్నారు. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన బస్సులు ఇస్తున్నామని, ఆర్టీసీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఐ జి.ఆనంద్‌రెడ్డి, సిస్టం సూపర్‌వైజర్ టి.వి.రమణ, సర్పంచ్ మధుసూదన్, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధికై బిజెపి పాటుపడుతుంటే అబద్దాలతో బిఆర్ఎస్ కాలం గడుపుతోంది

**-స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు చిత్త శుద్ధి లేదు**

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

అభివృద్ధి కోసం బిజెపి పాటు పడుతుంటే.. అబద్దాలతో బిఆర్ఎస్ కాలం గడుపుతోందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌కి తరళిస్తే ఈనాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోచ్ ఫ్యాక్టరీపై చేతులెత్తేశారని, కాజీపేట పీవోహెచ్ యూనిట్ పూర్తి స్థాయిలో భూమి ఇవ్వలేని చాతగాని ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని కాజీపేట అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు చిత్తశుద్ధి లేదని కాజీపేట రైల్వే అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని కాజీపేట పీవోహెచ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని, జనవరి 1వ తేదిలోపు పీవోహెచ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కాజీపేట పీవోహెచ్ యూనిట్ నిర్మాణం కొరకు పూర్తి స్థాయిలో స్థలం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తు అదేవిధంగా పీవోహెచ్ నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ వైఖరికి నిరసనగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తా వద్ద నిరసన దీక్షా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి, శివకుమార్, డా. పెసరు విజయ చందర్‌రెడ్డి, కార్పొ రేటర్ లావుడ్య రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదాన ందంగౌడ్, కౌన్సిలర్ ఆర్‌పి. జయంత్‌లాల్, భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సి ంగ్‌గౌడ్, నవనగిరి నిర్మల, జువ్వాడి నర్సి గరావు, బైరి శ్రావణ్, రావుల కిషన్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కోరబోయిన సాంబయ్య, భరత్‌గౌడ్, కందకట్ల సత్యనారాయణ, మాలోతు నానునాయక్, చాంద్‌పాషా, గుంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.






# ఆర్టీసిని కాపాడుకునేందుకు సహకరించాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సు:ఖవంతమైన ప్రయాణాన్ని అందించే ఆర్టీసి సంస్థను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ అన్నారు. నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్ విజయ మాధురి ఆదేశాల మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఆర్టీసిలో ప్రయాణించడం ఎంతో సురక్షితమన్నారు. తక్కువ ధరలతో ప్రయాణం ఎంతో సురక్షితమ న్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్లి ఇబ్బందులు పడటం మానుకోవాలన్నారు. అలాగే గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం ఉన్న మార్గాల్లో ఆర్టీసి సేవలు అందుబాటులోకి రావాలన్నారు. దీంతో పాటే ఆర్టీసి అధికారులు సైతం ప్రయాణికుల నమ్మకాన్ని పెంచుకునేలా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, ఆర్టీసి అధికారులు, సత్యనారాయణ, సముద్రాల రవీందర్, తోటకూరి వెంకటేశ్వర్లు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌మోడి మృతి పట్ల మంత్రి ఎర్రబెల్లి సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి తల్లి హీరాబెన్‌మోడీ(100) గారి మృతి పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటీ సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతాపం తెలిపారు. తల్లిలేని లోటు ఎవరు పూడ్చలేనిదని హీరాబెన్ మరణించడం కొడుకుగా మోదీకి తీరనిలోటని అభివర్ణించారు. వందేళ్ల జన్మదినోత్సవం జరుపుకొని జీవించినంతకాలం విలువలకి కట్టుబడి తన కొడుకుని ప్రయోజనకుడిగా చేసి దేశానికి ప్రధానిగా అందించిన హీరాబెన్ జీవితం ఆదర్శనీయమన్నారు. తల్లిలో మంచి అనుబంధం ఉన్న మోదీకి తల్లి దూరం కావడం పట్ల దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. వారి కుటుం బసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# బిఎస్ఎన్ఎల్ వరంగల్ జనరల్ మేనేజర్‌గా ఎం.చంద్రమౌళి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బిఎస్ఎన్ఎల్ వరంగల్ జనరల్ మేనేజర్‌గా ఎం.చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన 1992 ఊటీఎస్ బ్యాచ్‌కి చెందిన వారు. ఇంతకుముందు బీఎస్ఎన్ఎల్‌లో ముఖ్య విభాగమైన ఆర్సీఎన్జీఎన్ హైదరాబాద్‌లో బాధ్యతలు నిర్వహించారు. నూతనంగా వచ్చిన జీఎం ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు బాధ్యతలు నిర్వహించనున్నారు.

# శహాబాష్... లహరి




నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఎవరైన సొమ్ము దొరికితే గుట్టు చప్పుడు కాకుండా దాచుకునే ఈ రోజుల్లో ఓ చిన్నారి తనకు దొరికిన రూపాయలు లక్ష నగదును నిజాయితిగా పోలీస్టేషన్‌కు వచ్చి పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం సాయంత్రం నర్సంపేటలో చేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన తేజావత్ కళ అనే మహిళా అంగడి సెంటర్‌లో రూపాయలు లక్ష నగదును పోగొట్టుకుంది. అనంతరం తన డబ్బులు పోయాయని తెలిసిన వారికల్లా చెప్పుకుంటూ తన బాదను వెల్లగక్కారు. పట్టణానికి చెందిన గుడికందుల లహరి చిన్న అమ్మాయి తనకు అంబేద్కర్ సెంటర్‌లో డబ్బులు దొరికాయని తన తల్లి పద్మతో కలిసి స్టేషన్‌కు వచ్చి డబ్బులు అప్పగించింది. దీంతో సీఐ పులి రమేష్ డబ్బులు పోగొట్టుకున్న తేజావత్ కళను పోలీస్టేషన్‌కు రప్పించి విచారణ చేసి డబ్బులు అందించారు. తన నిజాయితిని చాటుకున్న లహరిని సీఐ రమేష్ అభినందించారు.




# పార్ట్‌టైం అధ్యాపకురాలు రజిత కుటుంబానికి ఆర్థికసాయం



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :

అనారోగ్యంతో మరణించిన యూనివర్శిటీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఉమెన్స్ కళాశాల పార్ట్‌టైం అధ్యాపకురాలు రజిత కుటుంబానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం పీజీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో రెండులక్షల రూపాయల ఆర్థిక సాయంను అందచేశారు. యూనివర్శిటీ పీజీ మహిళా కళాశాలలో అసోసియేషనన ప్రొఫెసర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ సౌజన్య పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టరన వై.రాంబాబు చేతుల మీదుగా రజిత ఇద్దరు కుమార్తెల పేరుపై రెండులక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌ను అందచేయడం జరిగింది. కేయూలో పనిచేసునతన్న పార్ట్ టైం అధ్యాపకులను కూడా విశ్వవిద్యాలయం ఆదుకోవాలని సంఘ అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు, వైస్‌చాన్సలర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం బాధ్యులు డాక్టర్ టి.నాగయ్య, పార్ట్ టైం అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్‌నాయక్, డా.తిరునారి శేషు, డా.రవి, డాక్టర్ ఎర్రబోజు రమేష్, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ నివాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్‌రాజు, డాక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాలపై పోరాటం తప్పదు




చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం తప్పదని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 23వ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. జండ ఆవిష్కరణ అనంతరం రమేష్ మాట్లాడుతూ ఇప్పటికి దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు నిలిచిపోయాయన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నేటికి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ యొక్క విధానాన్ని ప్రజల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి శ్రీను, వెంకటరెడ్డి, రాజిరెడ్డి, కళ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘం వార్షిక మహసభ హజరైన ఎమ్మెల్యే అరూరి



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30:** గ్రేటర్ వరంగల్ 43,44డివిజన్ల పరిధిలోని కాకతీయ మహిళ పరస్పర సహయ సహకార పొదుపు పరపతి సంఘం 17వ వార్షిక మహ సభకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ మహిళల అర్ధిక అభివృద్ధి సాధించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధా ల కృషి చేస్తోందని తెలిపారు ప్రభుత్వం అంది స్తున్న వడ్డీ లేని రుణాలు పావలా వడ్డీ రుణాలు ను మహిళా సంఘలూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలకు మండల మహిళ సమేక్య భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధా నృత ఇవ్వడమే కాకుండా వారి ఆర్ధిక స్వాతం త్ర్యాన్ని పెంపొందిం చేందుకు అత్యధిక స్ధాయిలో రుణాలు ఇస్తోందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్లు 43,44డివిజన్ కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్, జలగం అనిత రంజిత్, మహిళా సంఘాల ప్రతానిధులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ అధ్వర్యంలో వినతీ పత్రం అందజేత




**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 30:** విద్యార్థులకు కనీస సౌకర్యాలతో పాటూ చదువుకు అవసరమయ్యే మెటీరియల్ సమ కూర్చాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కు వినతీపత్రం అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు గ్రంథాలయం పుస్తకాలు, సెమినార్ హాల్ గురించి కళాశాలలో ఉన్న వివిధ సమస్యల గురించి నిరసన తెలపడం జరిగిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య వినతి పత్రం ఇవ్వడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టూడెంట్ ఫోర్ సేవా శివరుద్ర, జిల్లా కేల్ కన్వీనర్ రామస్వామి, కళాశాల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కళాశాల వర్కింగ్ కమిటి ఖేల్ కన్వీనర్ అనీఫ్, కళాశాల సెక్రటరీ అన్వేష్, జాయింట్ సెక్రెటరీ బాలకృష్ణ, ప్రముఖ కళాశాల నాయకులు వెంకటేష్, శ్యామ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం

**●ప్రమాదం జరుగుతే భాద్యులు ఏవరూ ● నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ శాఖ**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30:** వరంగల్ ఖమ్మం జాతీయ రాహదారి బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల పక్కనే ఇటీవల గుర్తుతెలియని వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. నామమాత్రం తో ఉన్న విద్యుత్ స్తంభం పై విద్యుత్ సరఫరా అవుతుంది. దాని వలన విద్యుత్ స్తంభం వలన కాని కరెంట్ తగిలి ప్రాణాలు పోతే ఏవరు భాద్యులు అని అక్కడ చదువు కునే వాగ్దేవి కాలేజి విద్యా ర్థులు అంటు న్నారు. ఈ విష యాన్ని స్థాని కులు, విద్యా ర్థులు అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారు లకు ఫిర్యాదు చేసిన పట్టిం చుకోవడం లేదని అన్నారు. ఈ ప్రాంతంలో రోజు 13000 మంది విద్యార్థులు రాక పోకలు సాగిస్తారు. ప్రమాదవశాత్తు ఈ విద్యుత్ స్తంభం కూలి పడిపోతే ఇంజనీరింగ్ విద్యార్థుల కు ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి కూలిపోనున్న స్తంభాన్ని తొలగించి మరో కోత్త స్తంభాన్ని నాటాలని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

## నేడు నూతన గ్రామ పంచాయతీ భవనాల శంకుస్తాపన

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని 9 గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కాగా నేడు మండంలంలోని పులిగిల్ల, నార్లాపూర్, చర్లపల్లి,ముస్త్యాలపల్లి,చౌటుపర్తి గ్రామాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిదులుగా హాజరయి శంకుస్తాపన చేయనున్నారు.

## పండ్ల,పూల మొక్కలను పెంచండి

**-డిఆర్డిఏ పిడి శ్రీనివాస్**

**ఐనవోలు,డిసెంబర్30,ప్రభాతవార్త**

నర్స రీలలో పండ్లు,పూలతో పాటు నీడనిచ్చే మొక్కలను పెంచాలని డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు కొండపర్తి, వనమాలకనపర్తి, వెంకటా పురం, పున్నేలు గ్రామాల్లోని నర్సరీ లను సందర్శించారు. నర్సరీలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిడి మాట్లాడారు.మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ,ఏపివో నక్క కుమారస్వామి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కత్తి దేవేందర్, పంచాయితీ కార్యదర్శిలు,టిఏ,ఫీల్డ్ అసిస్టె ంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించి న్యూయర్ వేడుకలు జరుపుకోవాలి

**-ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న**

**ఐనవోలు,డిసెంబర్30,ప్రభాతవార్త**

నిబంధనలు పాటించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు.తీపి గుర్తులతోగడిచిపోతున్న 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రానున్న 2023 నూతన సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికే వేళ ప్రజలు జాగ్రత్తలు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి 9గంటల నుండి మరుసటి రోజు తెల్లవారు జామున మూడు గంటల వరకు ముమ్మరంగా వాహనాలు,డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర వ్వహిస్తామని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపరాదని,మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదన్నారు.త్రిబుల్ రైడింగ్,అతివేగంగా వాహనాలు నడపడంతో పాటు సైలెన్సర్ తొలగించడం లాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా వాణిజ్య సముదాయాలు నిర్దేశించిన సమయానికి మూసివేయాలని సూచించారు.డీజేలు ఇతర శబ్ద కాలుష్యాన్ని ఏర్పరిచి ఇతరులకు ఇబ్బంది కలిగించే వాటికి అనుమతి లేదని తెలిపారు.కొవిడ్ కొత్త వేరియంట్ ముప్పు ఉన్నందున వీలైనంత వరకు ప్రజలు తమ కుటుంబసభ్యులతో కలిసి సంతోషాల నడుమ ఇండ్లలోనే న్యూయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.అలాగే ప్రజలకు అడా వ్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై తెలిపారు.




## ప్రధాన మంత్రికి మాతృమూర్తి వియోగం తీరని లోటు



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 30:** భరత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మత్రుమూర్తివియోగం తీరని లోటని వరంగల్ తూర్పుబిజెపి ఎమ్మెల్యే కంటెస్టెండ్ కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం వరంగల్ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి హిరాబెన్ మోడీకీ ప్రత్యేక శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ తల్లి హిరాబిన్ మరణ వార్త దేశం మొత్తాని దిగ్బ్రాంతికి గురిచేసిందని అన్నారు. చత్రపతి శివాజీ తల్లి జీజాబాయిలా ఓ గొప్ప నాయకున్ని మాకు అదించిన తల్లి నీకు వందనాలు తేలిపారు. హీరాబెన్ మోడీ జీవితం ఎంతో మంది మాతృమూర్తులకు స్ఫూర్తిదాయకమని వారి ఆత్మకుశాంతి చేకూరాలని ఆభగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఉపాధ్యాక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజీత్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షులు కూచన క్రాంతి, సీనియర్ నాయకులు మార్టిన్ లూథర్, మాచర్ల దీన్ దయాల్, రజకసెల్ కన్వీనర్ కొత్తపల్లి రాజేష్, పుప్పాల శ్రీనివాస్, చింతం రాజు, చిన్నారావు, కోట సతీష్, కోమాకుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి గేదె బలి



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 30:** హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన నద్దునూరి పుష్ప అనే వ్యవసాయ దారునికి సంబంధించిన గేదె శుక్రవారం విద్యుత్ తీగలు తెగాపడడంతో అక్కడికక్కడే మృతి చెందినది. గ్రామ శివారులో ఉన్న చెరువు సమీపంలోని ముదిరాజ్ సంఘ భవనం దగ్గరగా అనేక రోజులకు విద్యుత్ స్తంభం ప్రమాద స్థితిలో ఉన్నట్లు సీతంపేట గ్రామస్తులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సంప్రదించక పోవడం వలన ఈ ప్రమాదం జరిగిందని పుష్ప ఆవేదన వ్యక్తం చేసింది. విద్యుత్ స్తంభం చుట్టు నీరు నిల్వ ఉండడం వలన స్తంభం ఒక వైపుకు వంగి ప్రమాదకర స్థితిలో అనేక రోజులుగా ఉన్నప్పటికి అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో మూగజీవి బలికావలసి వచ్చిందని ఈ పాపం విద్యుత్ అధికారుల దేనని పుష్ప ఆవేదన వ్యక్తం చేసింది, తనకు జీవనోపాధి కలిగించే గేదె చనిపోవడంతో ఆర్థికంగా కృంగిపోతున్నట్లు ఆమె కంటతడి పెట్టుకుంది. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత విద్యుత్ అధికారులే వహించాలని బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని సీతంపేట గ్రామస్తులు సైతం విద్యుత్ అధికారులపై ఆగ్రహంతో వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ బావుల వద్ద రహదారుల వెంబడి ఉన్న విద్యుత్ స్తంబాలను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జనగామ వార్త

## ప్రశాంత వాతావరణంలో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి

*లింగాలఘణపురం, డిసెంబరు30 ప్రభాతవార్త :*

ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలుజరుపుకోవాలని, థర్టీఫస్ట్ వేడుకల్లో ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు సృష్టించకూడదని అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తప్పవని



ఏసీపీ డి.రఘుచందర్ హెచ్చరించారు. యువత వేడుకల పేరుతో మద్యంసేవించి రోడ్లపైకి రాకూడదని, డీజేలు సౌండ్ బాక్స్లు లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలగనీయకూడదన్నారు. యువత ఈవిషయాలను గమనించి ప్రశాంతంగా వేడుకలు నిర్వహించు కోవాలన్నారు. అలాగే రోడ్లపై కేక్లు కట్ చేయకూడదని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, రోడ్డులకు బైక్లు, కార్లు అడ్డుగా పెట్టి సెలబ్రేషన్స్ చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడుపకూడదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డిసెంబరు 31రోజుసాయంత్రం నుంచి పోలీస్ పెట్రోలింగ్, డ్రంకెన్ డ్రైవ్నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు శాంతియుతంగా ఇంటిలోనే సెలబ్రేషన్స్ జరుపుకోవాలని పోలీస్వారికి సహకరించాలని కోరారు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*జఫర్గడ్, డిసెంబరు30 ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ పార్టీ ప్రతీ ఒక్కరు కృషిచేయాలని నియోజకవర్గ నాయకులు



ఇల్లందుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట, తీగారం గ్రామంలో బీఆర్ఎస్పార్టీ ఎమ్మెల్యే సందేశంతో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి మాట్లాడుతూ పార్టీశ్రేణులు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. క్లస్టర్ ఇన్చార్జి వారి క్లస్టర్ వెళ్లి గ్రామశాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ ముఖ్యనాయకుల సమక్షంలో కరపత్రాలను అందచేసి రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అబ్బరబోయిన నాగరాజు, మండల నాయకులు రాజేష్, వార్డుసభ్యులు జోగుస్వామి, కుంబోజి శ్రీనివాస్, పెండ్లి శ్రీనివాస్, నర్సిగోజు స్వామి, మడల యాదగిరి, మార్క వెంకన్న పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం..

*లింగాలఘణపురం, డిసెంబరు30 ప్రభాతవార్త :*

స్టేషన్ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామం దగ్గరలో కడియం ఫౌండేషన్ వారి సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా శుక్రవారం క్రికెట్ పోటీలను లింగాలఘణపురం మండలానికిచెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై టాస్వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లుట్ల సర్పంచ్ స్వరూప భూపాల్రెడ్డి, కడియం లింగాలఘణపురం యువసేన అధ్యక్షులు కొమ్మరాజుల నర్సింహులు, కళ్లెం ఎంపీటీసీ కృష్ణవేణి శ్రీనివాస్రెడ్డి, పటేల్గూడెం సర్పంచ్ పెండ్లి దేవేంద్ర మోహన్రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ తుంగ శ్రావంతి, నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, దూసరిసోంనర్సయ్య, రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూపర్వైజర్లకు పోషణ అభియాన్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పోషణ అభియాన్ పథకం ద్వారా గర్భిణీ బాలింతల పిల్లలకు సరియైన పోషణ, లోప పోషణ లేని పిల్లలను తీర్చిదిద్దడంపై మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సూపర్ వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ అధికారిని జయంతి మాట్లాడుతూ పోషణ అభియాన్ పథకం ద్వారా అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ, బాలింతలు పిల్లలకు పోషణ లోపం లేకుండా ఉండడానికి 21రకాల మాడ్యుల్స్ను పొందుపరిచారని, ఈ రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో 11, 12,13,14రకాల మాడ్యూల్స్లోని బలహీనమైన నవజాత శిశువుల సంరక్షణ, అదనపు ఆహారం సరియైన సమయానికి మొదలు పెట్టేలా నిర్ధారించుకోవడం, అతితీవ్ర లోప పోషణను గుర్తించడం నివారిం చడం, అనారోగ్యంతో ఉన్న శిశువులకు ఆహారం ఎలా ఇవ్వడంపై మరింత అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ప్రతినెల గర్భవతికి, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం, పిల్లల్లో లోప పోషణ గుర్తించడం, లోప పోషణ ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారికి బాలామృతం ప్లస్ ఇచ్చి ఆరునెలల పాటు ప్రతినెల పర్యవేక్షణ చేయాలని సూచించారు. అతి తీవ్ర లోప పోషణ తో తీవ్రంగా బాధపడే పిల్లలను గుర్తించి వారిని ఎన్ఆర్సికి అప్పగించాలని సూపర్వైజర్లకు సూచించారు. తల్లిపిల్లల సంక్షేమం మన అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్, జిల్లాలోని మూడు ప్రాజెక్టుల సూపర్వైజర్లు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్లు రాజశేఖర్రెడ్డి, లక్ష్మీనారాయణ, బ్లాక్ కోఆర్డినేటర్స్ శ్రీకాంత్, సోమయ్య, పాల్గొన్నారు.



## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

*స్టేషన్ఘన్పూర్, డిసెంబరు30 ప్రభాతవార్త :*

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ అల్లె రాఘవేందర్ శుక్రవారం తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా ఆకతాయి పనులకు పాల్పడకుండా ఉండాలన్నారు. మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం సమయపాలన సడలించడం జరిగిందన్నారు. అదేవిధంగా డ్రంకెన్డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే అదుపులోకి తీసుకుని జరిమానా వేయడంతోపాటు వాహనాలనుసీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. అక్రమ సిట్టింగ్లు ఆరుబయట మద్యంసేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిపై మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్స్ ఏర్పాటు చేయడం, రోడ్డుపై కేక్కట్ చేయడం విరుద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసును మోదు చేస్తామని హెచ్చరి ంచారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్లో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని యువత శాంతియుత వతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సీఐ తెలిపారు.



## క్రీడలతో మానసికోల్లాసం..

### - క్రికెట్ టోర్నీలో ప్రెస్ వర్సెస్ పోలీస్

### - విన్నర్గా నిలిచిన పోలీస్ టీమ్

*జనగామ టౌన్, డిసెంబరు30 ప్రభాతవార్త :*

క్రీడలు మానసికోల్లాసంతోపాటు ఆత్మవిశ్వాసంను పెంచుతుందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్దేశాయ్, డీసీపీ పి.సీతారాం అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్లో శుక్రవారం జనగామ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. మొదటి రోజు ప్రెస్ వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటీలను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్దేశాయ్ టాస్వేసి ప్రారంభించారు. పోలీస్ టీమ్కు ఏసీపీ కె.దేవేందర్రెడ్డి కెప్టెన్గా, ప్రెస్ టీమ్కు జాల రమేష్ వ్యవహరించగా టాస్ నెగినగన ప్రెస్ జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుని 55పరుగులు సాధించింది. పోలీస్ టీమ్ ఎనిమిది ఓవర్ల నిర్ణీత స్కోర్ను చేధించి విన్నర్గా నిలిచింది. ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డీసీపీ సీతారాం చేతులమీదుగా మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కె.దేవేందర్రెడ్డి, సీఐలు ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, నాగబాబు, ఎస్ఐలు జీనత్, ప్రవీణ్కుమార్, పోలీసు సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.



## ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*పాలకుర్తి, డిసెంబరు30 ప్రభాతవార్త :*

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి పిలుపుమేరకు శనివారం జరిగే చలో ప్రగతి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్నాయక్ బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి భారతరాష్ట్ర సమితి ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తప్పుల తడకగా చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. పోలీసు ఎంపిక ప్రక్రియలో భాగంగా దేశంలో ఎక్కడా లేని లాంగ్జంప్, షాట్పుట్ తెలంగాణలో పెట్టిందని, ఆర్మీవారికి పెట్టేటువంటి 1600పరుగును కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు పెట్టి వారికి ఉద్యోగాలు రావడమేందోకానీ వారి చావులకు ఈ ప్రభుత్వమే కారణం అవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేష్, హరీష్, బైరు భార్గవ్, లావుడ్య భాస్కర్, సోమాశ్రీను, రాము, శ్రీకాంత్, శ్రీను, హరిచందర్, గడ్డం బాబు, బత్తిని అశోక్, గణేష్, బన్నెపాక రాజు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*లింగాలఘణపురం, డిసెంబరు30 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ అన్నారు. మండలకేంద్రంలో ఎమ్మెల్యే సందేశంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇన్చా ర్జిలు, అదేవిధంగా బీఆర్ఎస్పార్టీ శ్రేణులు అందరుకూడా ఎమ్మెల్యే రాజయ్య రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతీ ఒక్కరు కూడా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో గుర్రం బాలరాజు, బూడిద రాజేశ్వర్, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, బూడిద రాజు, ఎండోమెంట్ వర్క్స్ కమిటీ చైర్మన్ తీగల శ్రీను, రాజు, మహేందర్, రేగు శ్రీను, మల్లేశ్, బైరువీరయ్య, వెంకన్న, శ్రీశైలం, గైని అంజయ్య పాల్గొన్నారు.



# ప్రజలకు "ఆధార్" అవస్థలు

- ఆధార్ అప్‌డేట్ కోసం రోజుల తరబడి నిరీక్షణ
- నవీకరణకు ఇతర ప్రాంతాలకు వెలుతున్న వైనం
- మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాల పథకాలకు సబ్సిడీ పొందాలన్న బ్యాంకుల్లో ఖాతా,పాన్‌కార్డు తీసుకోవాలన్నా పాస్‌పోర్టు దరఖాస్తు చేయాలన్నా ఆధార్‌కార్డు తప్పని సరిగా మారింది. ఈ నేపథ్యంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి ఒక్కరు ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఆధార్ కార్డులో చిరునామా మార్పు,తప్పులను సరిచేసుకునేందుకు ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఓ వైపు ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. పలు కేంద్రాల వద్ద సర్వర్లు మొరాయిస్తుండటంతో వృద్దులు, పిల్లలు, వికలాంగులు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు నెలకుంటున్నాయి. అవసరాన్ని అసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేటు ఆధార్ కేంద్రాల నిర్వాహకులు అక్రమ దందాకు తెరలేపారు. సాధారణంగా రూ.50 నుంచి రూ.100 వసూలు చేయాల్సి ఉండగా,అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. కరకగూడెం నూతన మండలంగా ఆవిర్భవించి 4 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేదు. ఆధార్ కార్డుల నవీకరణ తదితర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.

**కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు**

కరకగూడెం మండలంలో దాదపు 17 వేల మంది జనాబా ఉన్నారు. మండలంలో ఆధార్ కేంద్రం లేక వారు పిల్లాపాపలతో కలిసి 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఆధార్‌ను నవీకరించుకోవాల్సి వస్తుంది. ఒక్కో కుటుంబం వారికి రెండు,నుంచి నాలుగు దరఖాస్తులు కావల్సి వస్తుంది. వారు పనులు వదులుకొని ఇతర మండలాలోని ఆధార్ కేంద్రాల వద్ద ప్రదక్షనలు చేస్తున్నారు. పనులు మానుకొని ఆధార్ కేంద్రాలకు వెళ్లి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంది. రెక్కాడితే గాని డొక్కాడని వారు రోజుల తరబడి ఒక్కక్కొరికి రోజుకు 80 రూపాయలు ఆటో చార్జీలు పెట్టుకొని ఆధార్ కేంద్రాల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. రెండు మండలాలకు చెందినవారు ఒకేచోట ఆదార్ నవీకరణ చేయాల్సి వస్తుండంతో కేంద్రాల వద్ద తోపులాట జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మండలానికి ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్ల మండలానికి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయ లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి**
**సూర లింగయ్య బట్టుపల్లి గ్రామం**



మండలంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు బాగా ఇబ్బంది పడుతు న్నారు సూర లింగయ్య మాది భట్టుపల్లి గ్రామం నేను నాభార్య రోజు కూలిపనికి వెళుతాం. ఆధార్ అప్‌డేట్ కోసం పని మానుకొని మూడురోజుల నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వెలుతున్నాము. జనాభ ఎక్కువగా ఉండటంతో పనితొందరగా కావడం లేదు. ఒక్కొక్కరికి పోను,రాను 80 రూపాయలు చార్జీలు అవుతున్నాయి. నాలాంటి వారు ఎంతో మంది చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి కరకగూడెంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

**కేంద్రం లేక చాలా ఇబ్బంది పడుతున్నాం**
**మొగిలయ్య అనంతారం గ్రామం**



ఆధార్ కార్డు అప్‌డేట్ చేసు కోవాలని చెబుతున్నారు. మాది అనంతారం గ్రామం ఆధార్ కేంద్రం వద్దకు వెళ్లాలంటే 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది. నా ఆరోగ్యం బాగోలేదు అక్కడికి వెళితే రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుంది అధికారులు, పాలకులు స్పందించి కరకగూడెంలో అధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

# పీకేఓసీకి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు రావడం హర్షనీయం

- ఇదేస్ఫూర్తిని కొనసాగించాలి
- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:

సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలో మణుగూరు ఏరియా పీకేఓసీ గని వరుసగా రెండవసారి కూడా వార్షిక ఉపరితల గనుల అత్యంత ప్రతిష్టాత్మక బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకోవడం హర్షనీయమని, ఇదే విధంగా భారీ యంత్రాల పనిగంటల వినియోగం ఉత్పత్తి ఉత్పాదకతలలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం పీకేఓసీ గని ఆవరణలో కార్మికుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు, అధికారులు, సూపర్వైజర్లు సమిష్టికృషి ఫలితమే ఈ విజయమన్నారు. ఇదే స్ఫూర్తితో 2022-23 వార్షిక ఉత్పత్తి లక్ష్యసాధనలో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రైవేటు సంస్థలకు ధీటుగా ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పనిచేస్తాయని నిరూపించినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ బాగుంటేనే అందరం బాగుంటామనే విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించి పనిచేయాలని పారిశ్రామిక సంబంధాలు మరింత మెరుగుపరచడంలో కూడా అందరూ సహకరించాలన్నారు. గని కార్మికులకు పని పరిస్థితులు కల్పించడం అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే రోడ్ల మరమ్మత్తులు, బ్లాస్టింగ్‌పై పూర్తిస్థాయి దృష్టి పెట్టానని, భారీ యంత్రాల పనిగంటలు పెంచడం ద్వారా ఏరియాకు సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తామని అందుకు అందరి సహకారం కావాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో కూడా తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా సహకారం అందిస్తానన్నారు. లక్ష్యాల సాధనలో చక్కని సహకారం అందిస్తున్న గుర్తింపు సంగంతో పాటు ఇతర కార్మిక సంఘాలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, ఏరియా గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావు, ప్రాజెక్టు మేనేజర్ రాముడు, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, ఎస్‌వోఎంలు దండమూడి రాంబాబు, దేవసాని శ్రీనివాసరావు, రక్షణ అధికారి ఎం.లింగబాబు, అధికారులు ఎం.నరసింహారావు, భూక్యా రామదాసు, దాసరి రాజశేఖర్, దావులూరి శ్రీనివాస్, పి.సాయినాథ్, కె.సుదర్శన్‌రెడ్డి, వి.రాజారావు, రాజ్‌కుమార్, మాదాసి శ్రీనివాస్, శివకుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఉత్సవాలకు ఏపీజీవీబీ బ్యాంకు విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ముక్కోటి ఉత్సవాలకు శనివారం ఏపీజీవీబీ బ్యాంకు ఆర్‌ఎం ఉదయ్‌కుమార్ బ్యాంకు తరుపున రూ.50,516లు విరాళంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీకు అందజేశారు.



# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తా

- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



పినపాక నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తానని రాష్ట్రప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మణుగూరులో పలు విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:



మణుగూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్, వంగవీటి మోహన్‌రంగ విగ్రహాల ఏర్పాటు కోసం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, మండల రెడ్డి సమాఖ్య, మున్నూరుకాపు సంఘం, విశ్వబ్రాంహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి పాస్‌ల విషయంలో జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళన తప్పదు

-టియూడబ్ల్యూజే(ఐజేయూ)

భద్రాచలం, ప్రభాతవార్త :

2023 జనవరి 1,2 తేదీలలో వైకుంఠ ఏకాదశి అద్యయనోత్సవాలు సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కవరేజ్ నిమిత్తం విలేకరులకు ఐఅండ్ పీఆర్ శాఖ ఇచ్చేపాస్‌ల విషయంలో జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళన చేయాల్సి ఉంటుందని డీపీఆర్‌వో శ్రీనివాస్‌ని టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యదర్శి మొబగాపు ఆనంద్‌కుమార్, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు తోకల నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పాస్‌లు ముందుగానే ఇవ్వకుండా తెప్పోత్సవం రోజు సాయంత్రం వరకు తిప్పుకుని విలేకరులను ఇబ్బందులకు గురిచేస్తూ వారి ఇష్టం వచ్చినప్పుడు పాస్‌లు ఇవ్వడం పరిపాటిగా మారిందని అన్నారు. ఈ సంవత్సరం తెప్పోత్సవానికి ఒక రోజు ముందుగానే పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక నిబంధన లేకుండా కొందరికి రెండు, మరికొందరికి 3,4,5 పాస్‌లను మంజూరు చేయడాన్ని యూనియన్ ఖండించింది. ఐఅండ్‌పీఆర్ శాఖ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే ఉత్తర ద్వారం దగ్గరే ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నూతన సంవత్సర వేడకలకు గట్టి బందోబస్తు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ**



*చంద్రుగొండ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చంద్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, డీఎస్పీ వెంకటేశ్వరబాబు సూచనలతో మండలంలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పికెట్లు 9 ఏర్పాటు చేశామని, 18 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా , కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వైన్ షాపులు రాత్రి 12 గంటలకు పూర్తి క్లోజ్ చేయాలని, బార్ అండ్ రెస్టారెంట్‌లు రాత్రి ఒంటిగంటల ఖచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపైన చట్టప్రకారం చర్యలు, ఎటువంటి అపశృతులు దొర్లకుండా నిరంతర పోలీస్ గస్తీ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరగరాదని, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులకు వింత వింత శబ్దాలు చేయరాదని, సెంటర్లలో కేక్ కటింగ్‌లు నిషేదం, నిబంధనలు అతిక్రమిస్తే చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు, ఆంక్షలు అమలులో ఉన్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని, అంతేకాకుండా సర్కిల్‌లో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమేరాలను నిత్యం గమనిస్తూ నిబంధనలు అతిక్రమించినా వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100కు కాల్ చేయాలని తెలియజేశారు.

## వివోఎల నూతన కమిటి ఎన్నిక

*టేకుమట్ల, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



టేకుమట్ల మండల వివోఎల మండల అద్యక్షురాలుగా ఎ సుమతి ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు వివోఎల జిల్లా అధ్యక్షులు గాజుల రాజ్‌కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల రైతువేదికలో మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర రమేష్, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వివోఎల జిల్లా అద్యక్షులు గాజుల రాజ్‌కుమార్, వివోఎల జిల్లా వర్కింగ్ ప్రసిడెంటు గువ్వాడి రవిందర్ హాజరై టేకుమట్ల మండల వివోఎల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్లంకి సుమతి ఉపాధ్యక్షులుగా మూడుగుల శైలజ ప్రధాన కార్యదర్శిగా తోడెటి శంకర్ సహాయకార్యదర్శి గుండబోయిన సాంబశివుడు. కోశాధికారిగా తీగల స్వరూప గౌరవ అధ్యక్షులుగా కొండ్ర రమేష్ ఎన్నికైనట్లు జిల్లా నాయకులు తెలిపారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ వివోఎలకు కనీస వేతనం 15000 రూపాయలు ఇవ్వాలి ఇన్స్యూరెన్సు, హెచ్ఆర్ సౌకర్య కల్పించాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమమంలో వివోఎలు సమ్మయ్య శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత స్వప్న. స్వాతి, మానస అశోక్, విజయ స్వరూప తదితరులు పాల్గోన్నారు.

## వసూలు చేసిన డబ్బులను లూఠీ చేస్తే సహించం

**- సీపీఐ పక్ష నాయకుడు వై.శ్రీనివాసరెడ్డి**

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* కాంట్రాక్టర్లు మొదలు, కొందరు కౌన్సిలర్లు, చోటామోటా నాయకులు మున్సిపాలిటీలో వ్యాపార వర్గాలు, చిరు వ్యాపారుల నుంచి పన్నులు వసూలు చేసి జేబులు నింపుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించబోమని, ఈ అవినీతికర చర్యలను మున్సిపల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు అడ్డుకోవాలని మున్సిపల్ సీపీఐ పక్ష నాయకుడు వై.శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని లేవనెత్తారు. పండుగల సీజన్‌లో కార్మికులను ఇబ్బందులకు పెట్టడం సరికాదని, తక్షణమే బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని, లైట్ల మరమ్మతులు, లైట్ల ఏర్పాట్లకు రోజుల తరబడి జాప్యం చేయడంతో కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయని, ఇది అధికారుల నిర్లక్ష్యమా, సిబ్బంది నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు.

## భాగ్యనగరంలో బలవన్మరణం

**- బతుకుదెరువు కోసం వెళ్లి... కానరానిలోకాలకు**

**- అయ్యన్నపాలెం గ్రామంలో విషాదఛాయలు**

*చంద్రుగొండ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* బతుకుదెరువు కోసం భాగ్యనగరం వెళ్లాడు... అక్కడ ఏదో ఒక పని చేసుకుంటూ భార్యా పిల్లల్ని పోషించుకుందాం... ఉపాధి కూడా దొరుకుతుంది... సాఫీగా జీవనం సాగిపోతుందిలే అనుకున్న సమయంలో విధి వక్రించింది.. భార్యాభర్తలిద్దరూ విడిపోయారు... మరలా కలిసిపోయారు.. అసలు విషయం ఏంటో కానీ తను మాత్రం తనువు చాలించేశాడు... ఇక తన బాధలకు ఒక్కటే ఒక మార్గం చావే అని నిర్ధారించుకున్నాడు... ఉరికి వేలాడాడు... నిన్నమొన్నటి వరకు మనతో ఉన్న వాడు ఇప్పుడేంటి చనిపోయాడని చెప్తున్నారంటూ ఊరు ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించారు... యుక్త వయస్సులో ఉన్న కుమారుడిని పోగొట్టుకోవడంతో ఆ తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన నారపోగు రాంబాబు (28) హైదరాబాద్‌లో మంగళవారం ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్‌లో బతుకు దెరువు కోసం అయ్యనపాలెం గ్రామానికి చెందిన నారపోగు రాంబాబు భార్య మౌనిక, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్‌లో గత మూడు నెలల క్రితం వెళ్లి జీవిస్తున్నారు. రాంబాబు డ్రైవర్‌గా , మౌనిక దుకాణంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. నెల రోజులు మంచిగానే ఉన్న వారి కుటుంబంలో ఏమీ జరిగిందో ఏమో తెలియదు కానీ నెల రోజులు తర్వాత రాంబాబు తన సొంత గ్రామమైన అయనపాలెం వచ్చి తన తల్లిదండ్రుల వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నాడు. భార్య మౌనిక మాత్రం హైదరాబాద్‌లోనే దుకాణంలో పనిచేస్తూ పిల్లలను పోషించుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలో రెండు నెలల తర్వాత ఈ నెల 27వ తేదీన మంగళవారం రాత్రి భార్య వద్దకు బయల్దేరిన రాంబాబు 28వ తేదీన తాను నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి భార్య పిల్లలతో ఉన్న రాంబాబు అదే రోజు రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో వారు ఉంటున్న ఇంటిపైన ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయాన్నే చూసిన భార్య బోరున విలపించి జరిగిన విషయాన్ని తన అత్తామామలకు సమాచారం అందించడంతో హుటాహుటిన భాగ్యనగరం చేరుకున్న తల్లి రాములమ్మతో పాటు తండ్రి, బందువులు వెళ్లి చూడగా విగతజీవితగా ఉన్నాడు. అది చూసిన తల్లిదండ్రులు బోరును విలపించారు. దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తల్లి రాములమ్మ ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అక్కడనుంచి రాంబాబు మృతదేహాన్ని తన స్వగ్రామం అయిన అయ్యన్నపాలెం తరలించి అంత్యక్రియలు నిర్వహజంచారు. రాంబాబు మృతదేహం శుక్రవారం అయనపాలెం చేరడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



## న్యూఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- త్రీటౌన్ సీఐ అబ్బయ్య**

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డిసెంబర్ 31న శనివారం రాత్రి ఎవరైనా చట్ట విరుద్దమైన పనులు చేసినా, కొట్టుకున్నా, రోడ్లపై ఇబ్బందికరంగా ప్రవర్తించినా, ఇతరులకు అసౌకర్యం కలిగే విధంగా న్యూసెన్స్ చేసినా, టూ వీలర్ బైక్‌పై స్టంట్స్ చేసినా చర్యలు తీసుకుంటామని త్రీటౌన్ సీఐ అబ్బయ్య అన్నారు. పట్టణ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రోడ్లపై కేక్ కటింగ్, ఓపెన్ డ్రింకింగ్ లాంటివి చేయరాదని, పీఎస్ పరిధిలో ముఖ్యమైన అన్ని కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు, డ్రంక్‌టెస్టులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని, వాహనాలు జప్తు చేస్తామన్నారు.

## నేడు జేవీవీ మహాసభ

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* జన విజ్ఞాన వేదిక జేవీవీ జిల్లా మహాసభను శనివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కన్వీనర్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య వెల్లడించారు. శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లోని ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సైన్స్ అభివృద్ది చెందుతున్నప్పటికీ ప్రజలు అజ్ఞానం వైపు మళ్లి అనేక సమస్యలు తెచ్చుకుంటున్నారని, దాన్ని దూరం చేసే చైతన్యాన్ని అందించేందుకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రావు, దస్తగిరి, భిక్కులాల్, మహ్మద్ ముస్తఫాలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలకు పటిష్ట బందోబస్తు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం సబ్ డివిజనల్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లలో 22 పికెట్‌లు ఏర్పాటు చేశామని, 35 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామాన్నరు. వైన్ షాపులు రాత్రి 12 గంటలకు పూర్తి క్లోజ్ చేయాలని, బార్ అండ్ రెస్టారెంట్‌లు రాత్రి ఒంటిగంటల ఖచ్చితంగా మూసివేయాలని, నిబంధనలు అతిక్రమించే వారిపైన చట్టప్రకారం చర్యలు, ఎటువంటి అపశృతులు దొర్లకుండా నిరంతర పోలీస్ గస్తీ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్లపై విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరగరాదని, బైక్ రేసింగ్‌లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులకు వింత వింత శబ్దాలు చేయరాదని, సెంటర్లలో కేక్ కటింగ్‌లు నిషేదం, నిబంధనలు అతిక్రమిస్తే చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు ఏర్పాటు, ఆంక్షలు అమలులో ఉన్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని, అంతేకాకుండా సర్కిల్‌లో ఉన్న మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమేరాలను నిత్యం గమనిస్తూ నిబంధనలు అతిక్రమించినా వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎక్కడైనా న్యూసెన్స్ జరిగితే డయల్ 100కు కాల్ చేయాలని తెలియజేశారు.

# రవాణ రంగ కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలి

## -సిఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ పాఠశాలల బస్సులు, తదితర వాటిలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న కార్మికుల సంక్షేమం కోరుతూ జనవరి 3న జరిగే రవాణ రంగా కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం దొరుకని పరిస్థితుల్లో స్వయం ఉపాధి కోసం రవాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల పాలకులకు ఏమాత్రం శ్రద్ధ లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా వివిధ రకాల వేదింపులకు గురిచేస్తున్నారని, రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంచిన జరిమానాలను తగ్గించాలని, కార్మికులకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి శ్యాం, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, అజాద్, రాంబాబు పాల్గొన్నారు.



# ఆంగ్లభాషపై దృష్టి సారించాలి

*మరిపెడ,డిసెంబర్ 30,ప్రభాతవార్త:*

ఆధునిక ప్రపంచంలో ఆంగ్ల విద్యపై విద్యార్థులు దృష్టిసారించి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని పాఠశాల ప్రధనోపాధ్యాయులు డిఎస్‌విన్ మాధూరి అన్నారు. శుక్రవారం మున్సి పాలిటీ కేంద్రంలోని సీతరాంపురం పాఠశాలలో రాష్ట్రవ్యా ప్తంగా జరిగిన స్టొరి టెల్లింగ్, స్పెల్ విజర్డ్ పొటీలలో గెలుపొందిన డి ఎస్ సుమన్, ఎల్.మహబూబి, కె.రమ్య, ఎ.కీర్తనలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా ఆంగ్ల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు చదివినప్పుడే పొటీ ప్రపంచంలో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ, ఇంగ్లీష్ స్టేట్ రిసోర్స్ పర్సన్ జయగాని రామ్మోహన్, బి.వెంకటేశ్వర్లు, టి.ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

## -సబ్‌డివిజన్ పోలీస్ అధికారి పంతటి సదయ్య

*మహబూబాబాద్,డిసెంబర్ 30,ప్రభాతవార్త:*

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వినోదాన్ని విషాదంగా మారకుండా ప్రజలు వేడుకలు జరుపుకొవాలని మహబూబాబాద్ సబ్‌డివిజనల్ పొలిస్ అధికారి సంతటి సదయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా కొరారు. రాత్రివేళల్లో త్రాగి బైక్ నడపడం, బైక్‌లపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ బైక్‌లను స్నేకడ్రైవింగ్ చేస్తూ తొటివారికి ఇబ్బంది కలిగిస్తూ అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 12గంటల తర్వాత రొడ్లపై కేకులు కట్‌చేసినా, డిజేలు పెట్టి డ్యాన్సులు వేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా త్రాగులూ కనిపించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అతిఉత్సాహం చూపి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే కేసులతో పాటు నష్టపరిహారంపై చర్యలు తీసుకుంటామన్నారు. శుభాకాంక్షలు తెలిపె సందర్భంగా అసభ్య సందేశాలు, అసభ్య పొటొలు పంపిస్తే చట్టరిత్య చర్యలు ఉంటాయన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొవాలని, ప్రతిపొలిస్ స్టేషన్ పరిధిలో పొలిస్‌లు వాహణ తనిఖిలు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షునిగా దేవరాజ్‌గౌడ్

*నెల్లికుదురు(ఇనుగుర్తి), డిసెంబర్30, ప్రభాతవార్త:*

నూతనంగా ఏర్పాటైన మండలం ఇనుగుర్తి బీజేపీ మండల అధ్యక్షునిగా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన పంజాల దేవరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచంద్రారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ బలోపెతానికి విశేష కృషిచేసినందుకు సేవలను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా దేవరాజ్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపెతానికి రెట్టింపు కృషి చేస్తానని, అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసు_న్నానని తనకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శులు వల్లభు వెంకటేశ్వర్లు, చిలుపురి వెంకన్నకు, రాష్ట్ర ఎఫ్.ఇ.వొ కన్వీనర్ కాలేరు నేతాజీ, జాటోతు హుస్సె న్‌నాయక్‌లకు, అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళి, నెల్లికుదురు మండల అధ్య క్షుడు కారుపొతుల చంద్రమౌళి గౌడ్, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నరేష్‌పై పీడియాక్టు పెట్టాలి

*మహబూబాబాద్, డిసెంబర్30, ప్రభాతవార్త:*

హిందు దేవుళ్ళు అయిన శివుడు, విష్ణుమూర్తి, అయ్యప్ప స్వాములు, ఇతర దేవతామూర్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను అరెస్ట్ చేసి వెంటనే పీడియాక్టు నమోదు చేయాలని విశ్వహిం దుపరిషత్ భజరంగ్‌ధళ్ మాహబూబాబాద్ మండల కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ పోలిస్‌స్టేషన్ నందు భజరంగ్‌దళ్ సభ్యులు సీఐ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న స్వాములపై బైరి నరేష్ అనుచితవ్యాఖ్యలు చేయడం సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఉపేందర్‌నర్సింహారావు, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు దార హిందుభారతి, రాముయాదవ్,మహేష్, రోహిత్, కృష్ణమోహన్,రాహుల్, వరుణ్, సిహెచ్ సాయి, వినయ్, నరేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.రాములు

**మహబూబాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** గతంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన అబ్దుల్‌హై బదిలీపై హన్మకొండ జిల్లాకు వెళ్లగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.రాములు జిల్లా విద్యాశాఖ అధికారిగా శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్‌రెడ్డి, నెల్లికుదురు మండల అధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి, సంఘ నాయకులు విధుల్లో చేరిన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రాములను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# బైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలి

*నెల్లికుదురు,డిసెంబర్30,ప్రభాతవార్త:*

అయ్యప్పస్వాముల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను



వెంటనే అరెస్ట్ చేయాలని గురుస్వాములు గుండు రమేష్, మద్దెల కరుణకార్, సుధాకర్, మిట్యాతండా సర్పంచ్ నరేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు అయ్యప్పస్వాములతో కలసి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ముత్యాలమ్మగుడి సెంటర్ వద్ద తొర్రూరు-కేసముద్రం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్రమైన దీక్ష చేపట్టిన అయ్యప్పస్వాముల పట్ల నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.వెంటనే ఆ దుండగుడిని అరెస్ట్ చేసి పీడీయాక్టు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాలలో స్వాములు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాలధరించిన స్వాములు చెడుపాక శ్రీనివాస్, శ్రీధర్, సాయి, మణికంఠస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తాం

## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోతో సాయికుమార్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:*

స్వాతంత్ర ఉద్యమ వీరుడు భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో 53ఏండ్ల ఉద్యమ ప్రస్థానంతో నూతన జాతీయ విద్యావిదానాన్ని తిప్పికొడుతామని




ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోతో సాయికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలెపాక వెంకన్న, బానోత్ సింహాద్రి, కడాని ప్రవీణ్, లక్ష్మణ్, రాజేష్, విష్ణు, మనోజ్, తరుణ్, తందీప్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి దివ్యాంగుల సేవాసమితి నాయకుల పరామర్శ

*పాలకుర్తి, డిసెంబరు30 ప్రభాతవార్త :*

నియోజకవర్గంలోని రాయపర్తి మండలంలోని ఆరెగూడెం గ్రామానికిచెందిన జి.సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం వికలాంగుల రాష్ట్ర సమితి దయన్న దివానయంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గం నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. పరామర్శించిన వారిలో సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్, రావుల సత్యనారాయణ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మంథ ఎల్లయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు శీల అంజయ్య, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, దిండిగాల వెంకన్న, గ్యాదరి యాదగిరి, కొంగరి భిక్షపతి, శివరాత్రి వెంకటేశ్, గుమ్మడిరాజుల మధు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు ఆలయ అభివృద్ధికి కేసీఆర్ నిధులు కేటాయించడం అదృష్టం

**-- గత పాలకులు నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నిధులు ఇచ్చారు**

**-- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:

దేశంలోనే అత్యంత మహిమాన్విత శక్తి గల ఉత్తర తెలంగాణలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఎందరో పాలకులు, మంత్రులు వచ్చి ముడుపులు కట్టి తమ కోరికలు నెరవేర్చుకున్నారే తప్ప ఆలయ అభివృద్ధికి పట్టించుకోలేదని, అయినా తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి ధ్యేయంగా సిఎం కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి 100 కోట్లు ప్రకటించడం అదృష్టమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. కొండగట్టు అభివృద్ధికి నిధుల వర్షం కురిపించిన సిఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల సమావేశం తీర్మానించింది. ఇప్పటికే కొండగట్టులో సుమారు 43 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం తో పాటు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా గ్రామాల్లో మిగిలిపోయిన పనులను మిషన్ భగీరథ అధికారులు వెంటనే పూర్తి చేసి అన్ని గ్రామాల్లో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను విస్తరించడానికి ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలను రెండు నెలల్లో ప్రారంభించాలన్నారు.

**-- సమస్యలపై నిలదీసిన సభ్యులు.....**

మల్లెగుట్ట సమీప నుండి ప్రతిరోజు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, దీనికి సమాధానం చెప్పాలని ఎంపిటిసి రాచర్ల రమేష్ ప్రశ్నించారు. దీంతో మల్యాల సర్పంచ్ సుదర్శన్ జోక్యం చేసుకుని మార్కెట్ కమిటీలో రైతులకు ధాన్యం నిలువకు స్థలం పెంచేందుకు మట్టి తీస్తున్నట్లు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారులు సమావేశానికి తగు సమాచారంతో రాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లు తమకు సమాచారం లేకుండా ఇష్టారీతిగా స్థలాలను ఎంపిక చేస్తున్నారని సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, వైస్ ఎంపిపి పోతాను రవి అధికారులు నిలదీశారు. బల్వంతపూర్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ట్రాక్టర్ నిరుపయోగంగా ఉందని, పాత రిక్షాల ద్వారానే చెత్తను తొలగించడం వల్ల హస్తవ్యస్తంగా మారిందని ప్రతినెల కిస్తులు మాత్రం చెల్లిస్తున్న ట్రాక్టర్‌ను పట్టించుకోవడం లేదని ఎంపిటిసి సంఘని రవి ఆరోపించారు. ఎమ్మెల్యే ద్వారా అందజేసిన ఆసరా పెన్షన్ కార్డులు పొందిన వారిలో కొందరిని అనర్హులు గా తొలగించారని వితంతువులను కూడా చూడకుండా కార్డులను ఏరివేత చేయడం వల్ల పెన్షన్ అందక ఇబ్బందులు పడుతున్నారని ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, వైస్ ఎంపిపి రవి, ఎంపిడివో శైలజా, సింగిల్ విండో చైర్మన్లు రామలింగ రెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, అధికారులు పాల్గొన్నారు.




# అయ్యప్ప స్వామిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

**-- అయ్యప్ప మాలాదారులు**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

అయ్యప్పస్వామి ని దూషించిన వ్యక్తిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు, మాలాదారులు శనివారం ఎల్ఎండీ ఎస్ఐ శీలం ప్రమోద్ రెడ్డిని ఫిర్యాదు ద్వారా వేడుకున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన బైరి నరేష్ అనే వ్యక్తి అయ్యప్ప, జన్మవృత్తాంతంపై అలాగే అయ్యప్ప భక్తులపై, శ్రీరాముని భక్తులపై కించపరిచే విధంగా మాట్లాడిన మాటలపై హిందూ సమాజం మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తులపై పిడీ కేసు నమోదు చేయాలని అయ్యప్ప భక్తుల గురుస్వామి ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి ఎస్ఐ ని కోరారు. కోటాను కోట్ల హిందువుల ఆధ్యాత్మిక భావాలను అవమా నపరిచే వారెవరైనా సరే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా హిందూ సమాజం ఇటువంటి హిందూ వ్యతిరేక శక్తుల విధానాలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గట్టు స్వామి, భూమేష్, కర్ణకంటి తిరుపతి, గంది సతీష్, మాచర్ల శ్రీధర్ గౌడ్, తమ్మనవేణి కొండయ్య, గుండోజు అంజి, పదాల అశోక్, ప్రభాకర్, శ్రీరామ్, మంద రాజు, బుర్ర ఆంజనేయులు, కట్కూరి నందు, నూనె రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు వైద్యుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. మల్యాల మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన పలు గ్రామాలకు చెందిన వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వికలాంగుల సంక్షేమానికి పెన్షన్లతో పాటు వారికి ట్రై సైకిళ్లను ఇతర పరికరాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతో పాటు వృద్ధులకు, వితంతువులకు, చేనేత, గీత కార్మిక, ఒంటరి మహిళలకు సైతం పెన్షన్లను ప్రతినెల అందజేసి వారికి ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కంటి రెప్పలా కాపాడుకునేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు సహాయం అందించడంతో పాటుగా రైతు భీమా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు, రామలింగ రెడ్డి, మధుసూదన్ రావు, మండల కో ఆప్షన్ అజారుద్దీన్, ముత్యంపేట, రాంపూర్ సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# భక్తురాలికి సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనానికి వచ్చిన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన భక్తురాలు మంజుల తన సెల్‌ఫోన్ నాలుగు రోజుల క్రితం కొండగట్టులోనే పోగొట్టుకోగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కి శుక్రవారం సమాచారం అందించారు. దీంతో ఏఎస్ఐ తమ సిబ్బందితో గాలించగా 9వేల విలువ చేసే రియల్ మీ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని భక్తురాలు మంజులకు అప్పగించినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# తొర్రూరు వార్త

## ప్రజల రక్షణ పోలీసుల విధి

**-- ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలి**

**-- ఏసిపి**

వీణవంక, ప్రభాత వార్త:

ప్రజల రక్షణ పోలీసుల విధి అని, ప్రజలు చట్టాలకు లోబడి నడుచుకోవాలని హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ




ఆవరణలో వీణవంక పోలీస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ అధ్యక్షతన కమ్యూనిటీ మీటింగ్ జరిగింది. దీనికి ఏసిపి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... గ్రామాల్లోని ప్రజలు, భూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఆవేశాలకు దిగి గొడవలు, హత్యలు చేసుకోకూడదని అన్నారు. వాటిని కోర్టు ఆర్డర్, పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని, చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులు సెల్‌ఫోన్‌పై దృష్టి సారించి సైబర్ నేరాలకు గురి కాకుండా చూసుకోవాలన్నారు.

**-- ఆత్మహత్యలు చేసుకోవద్దు....**

చాలా మంది రైతులు, కూలీలు తమ సమస్యలైన భూతగదాలు, కుటుంబ సమస్యల వలన క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీవితాలను కోల్పోవడమే కాక, వారి పిల్లల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడం జరుగుతుందన్నారు. సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు.

**-- సిసి కెమెరాలు ఉపయోగం....**

మండలంలో ప్రతి గ్రామ కూడలిలో ఊరి ఎంట్రెన్స్, ఎక్సిట్



ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా సిసి కెమెరాలు ప్రతి ఇంటిలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

**-- యువత సన్మార్గంలో ప్రయాణించాలి....**

గ్రామాల్లోని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. తీరిక సమయాల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. ఏ సమయంలోనైనా అనుమానిత వ్యక్తులను గుర్తించినట్లయితే 100 డయల్‌కు సమాచారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్యతో పాటు వివిధ గ్రామాల నేతలు, పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన వెన్నెల రవి, గంగారం గ్రామానికి శ్రీధర్‌లు గతకొంత కాలం క్రితం అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా శుక్రవారం ప్రభుత్వం నుండి ఇద్దరికి 30వేల విలువ గల చెక్కులు రాగా బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ విజయ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డిలుబాధితులకు అందజేశారు.

## లింగనిర్ధారణ పరీక్షలపై నిఘా ఉంచాలి

**మహబూబాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

లింగనిర్ధారణ పరీక్షలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని, ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. స్థానిక జిల్లా వైద ్యఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సిపిఎన్‌డిటి జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సలహాకమిటి సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మండలాల వారీగా లింగ నిర్ధారణకు సంబంధించిన అంశాలపై ఆయన సమీక్షించారు. గర్భస్థ శిశువుల లింగనిర్ధారణను ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. లింగనిర్ధారణ చట్టం గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం ప్రజల్లో దీని గురించి పెద్దెత్తున ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. ఆసుపత్రి ప్రాంగణాలలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని, జిల్లాస్థాయిలో గైనకాలజిస్టులు, రెడియాలజిస్టులకు కూడా లింగనిర్ధారణ చట్టం గురించి అవగాహన కలిగించేందుకు వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయాలని సలహాకమిటి సభ్యులు సూచించారు. సా ్కనింగ్ కేంద్రాల వారు చట్టాలకు లోబడి పరీక్షలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి అంబరీష, డాక్టర్ ఉమాగౌరి తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**మహబూబాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

వచ్చే నెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని, రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ కోరారు. మహబూబాబాద్‌లోని ఐఎంఎ హాల్‌లో కంటి వెలుగు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శుక్రవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణా శిబిరాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో డిఇఓల పాత్ర కీలకమైనదన్నారు. ప్రతి డాటా ఎంట్రీ ఆపరేటర్ తమకు కేటాయించిన పిహెచ్‌సిలలోనే ఉంటూ వారికి ఇచ్చిన లక్ష ్యం ప్రకారం గ్రామాలలో 300 మందిని, పట్టణ ప్రాంతాలలో 400 మందికి కంటి పరీక్షలు పూర్తి చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని 5 మాసాల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష, కంటి వెలుగు పిఓ కేవీరాజు, డిడిఇఎంఓ రుక్మోద్దీన్, డిపిఓ సౌమిత్, డిడిఎం కృష్ణార్జునరావు, సిహెచ్ఓ మహేందర్‌రెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంటు పనులు పరిశీలించిన చైర్మన్

**కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ కాంప్లెక్స్‌పై నిర్మిస్తున్న ఆర్ఓ వాటర్ ప్లాంటు పనులను మార్కెట్ చైర్మన్ మ ్రి నారాయణరావు శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారె ్కట్లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కలి ్పంచేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, మార్కెట్‌కు వచ్చే రైతులకు శుద్దమైన మంచినీరు అందించే లక్ష్యంతో వాటర్ ప్లాంటు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తన పదవీ కాలంలో మార్కెట్లో రైతులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాంప్లెక్స్ భవనాలను పూర్తి చేయించానని, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలన ల్యాబ్, ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జి, టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, ప్రహరీగోడ ఎత్తును పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఇ రాజేశ్వరప్రసాద్, ఎఇ జనార్ధన్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు, డైరెక్టర్ జనార ్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు నీలం దుర్గేష్, సూపర్‌వైజర్ రాజేందర్ పాల్గొన్నారు.



## ప్రగతిభవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

**కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

పోలీస్ రి క్రూట్‌మెంట్ బోర్డు చేసిన తప్పిదాలను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 31 జరపతలపెట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు షేక్ ముజీబ్ అక్తర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్‌లు కోరారు. కేసముద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలీస్ శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులు చేస్తున్న అన్ని డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. రాత పరీక్షలతో పాటు శారీరక ధారుఢ్య పరీక్షలలో దొర్లిన పొరపాట్లను సరి చేయాలని, లాంగ్ జంప్, షాట్‌పుట్ టెస్టులు పాత పద్దతిలోనే నిర్వహించాలని డిమాండ్ చేసారు. పరుగు పరీక్ష తర్వాత మరుసటి రోజు మాత్రమే లాంగ్‌జంప్, షాట్‌పుట్ నిర్వహించాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి వేరువేరుగా ఈవెంట్ ్స నిర్వహించాలన్నారు. లాంగ్ జంప్‌లో ఆన్ ద లైన్ జంప్‌ను కూడా అనుమతించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోదండపాణి, సమీర్, బానోతు రాకేష్, సమీర్ ఖురేషి, భరత్, హరికృష్ణ, అజిత్, అఖిల్, తరుణ్, అనిల్ పాల్గొన్నారు.



## బైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జనగామ కల్చరల్, డిసెంబరు30 ప్రభాతవార్త :**

కారణజన్ముడు అయినటువంటి అయ్యప్పస్వామి వారి జన్మ రహస్యాన్ని వెక్కిలిచేష్టలతో అసభ్యకరమైన పదజాలాలతో వివరిస్తూ నాస్తికున్ని అని చెప్పుకుంటూ తిరుగుతున్న బైరినరేష్‌పై అయ్యప్పస్వామి దేవలయం తరుపున శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ అయ్యప్పస్వామి దేవాలయం తరుపున చైర్మన్ రామిని శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరచార్యులు, బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా, పజ్జూరి లక్ష్మీనర్స య్య, కొత్తపల్లి బాలు, వీఆర్వో రాజయ్య, తడకమల్ల నరసింహారావు, హిందూవాహిని రాజు, మామిడాల రాజు, కారంపూడి సతీష్,రంగ నరసింహారావు, సమస్త అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వాములు హిందూ వాహిని మిత్రలు పాల్గొన్నారు.






## హిరాబెన్ మోడీకి నివాళులు

**కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్రమోడి మాతృమూర్తి హిరబెన్ మోడీకి నేషనల్ హ్యూమన్‌రైట్స్ అండ్ సోషల్ సర్వీస్ సోషల్ జస్టీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు కేసముద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిరబెన్‌మోడీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. హీరాబెన్‌మోడీ దేశానికి ఓ గొప్ప నాయకుడిని అందించిన మాతృమూర్తి అని ఆ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెల నరేష్, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.



## ఆర్‌టీసీ సేవలను వినియోగించుకోవాలి

**పాలకుర్తి, డిసెంబరు30 ప్రభాతవార్త :**

ఆర్‌టీసీ అందించే సేవలను వినియోగించుకోవాలని వరంగల్ 1డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ఆర్‌టీసీ ఎండి సజ్జన్నార్ ఆదేశానుసారం ప్రజలవద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ వి.యాకాంతరావు వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ఆసరాగా, సురక్షితంగా ప్రయాణాన్ని అందిస్తున్న సంస్థ ఆర్‌టీసీ సంస్థ అని అన్నారు. 12సంవత్స రాల లోపు పిల్లలకు 50రూపాయలు కట్టేస్తే ఒకసంవత్స రం ప్రయాణం ఫ్రీగా అందిస్తున్నట్లు, స్కూల్ పిల్లలకు 65శాతం రాయితీతో ప్రయాణాన్ని అందిస్తున్నామని, 50శాతం వైకల్యంతో ఉన్న వికలాంగులకు టికెట్‌కు 50శాతం రాయితీ, 50శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వ్యక్తులకు వారితో వచ్చిన వ్యక్తులకు కూడా 50శాతం రాయితీ అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా ఉద్యానవన కేంద్రం

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి

**ఉట్నూర్, ప్రభాతవార్త:**

గిరి రైతులనకు ఆదర్శంగా ఉద్యాన వన కేంద్రాన్ని తీర్చిదిద్దాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఉద్యాన వన నర్స రీ, శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, జామ మొక్కలను నాటారు. అనంతరం వివిధ కూరగాయాల పంటలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# నేరాల నియంత్రణ చర్యల్లో జనగామపోలీస్ ముందంజా

### తగ్గుముఖం పట్టిన రోడ్డుప్రమాదాలు
### పెరిగిన పోలీస్ టెక్నాలజీ
### గంటల్లోనే నిందితుల పట్టివేత
### 2022వార్షిక నివేదిక సమావేశంలో డీసీపీ సీతారాం

*జనగామ, డిసెంబరు30 ప్రభాతవార్త :*

2022 వార్షిక నివేదికలో వెస్ట్‌జోన్ జనగామ పోలీసుల సేవలు అభినందనీయమని వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ పి.సీతారాం తఎలిపారు. శుక్రవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పాల్గొని 2022సంవత్సరం వార్షిక నివేదిక వివరాలను వెల్లడించారు. 2021సంవత్సరంతో పోల్చుకుంటే 2022లో వెస్ట్‌జోన్ జనగామ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, డయల్ 100 సేవల్లో 50నిమిషాల వ్యవధి నుంచి 10నిముషాల్లోనే బాధితుల వద్దకు పోలీసులు చేరుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వెస్ట్‌జోన్‌వ్యాప్తంగా ప్రనజల రక్షణకు పోలీసులు ఉన్నారని దీమాను కల్పిస్తూ టెక్నాలజీకి అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందుతున్నాయని వాటిలో భాగంగా గతంలో పోల్చితే ఈ ఏడాది కేసులసంఖ్య 500వరకు పెరిగిందన్నారు. ఇక మహిళలపై జరుగుతున్న నేరాలను అదుపులోకి తెచ్చేందుకు జనగామ పోలీసులు తీసుకుంటున్న చర్యలు పకడ్బందీగా ఉండడంతో అత్యాచారాలు, హత్యలు లేకుండా పోయినవని, పలు కేసుల్లో నిందితులు చేపట్టి నేరాలను పోలీసులు నిరూపించడం ద్వారా కేసుల్లో నిందితులకు కోర్టు జీవితఖైదు శిక్షలు అమలు చేసిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ధూమపానం వంటివి చేపడుతూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేసిన వారితోపాటు కళాశాల వద్ద విద్యార్థులను వేధింపులకు గురిచేసిన వారిపై పోలీసులు కఠినంగానే వ్యవహరించి అవసరమైన స్థాయిలో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా మానవ తప్పిదాలతోనే జరిగినట్లు మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారిపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వాటిలో ఐదుగురిపై హత్యకేసులు నమోదు చేసినట్లు వెల్లడిస్తూ మదనయం తాగి వాహనాలు నడపవద్దని, తమ కాలనీల్లో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తుల సంచారంఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ కె.దేవేందర్, వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు, జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, నర్మెట సీఐ నాగబాబుతోపాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

### -ఎమ్మెల్సీ కడియంశ్రీహరి

*రఘునాథపల్లి, డిసెంబరు30 ప్రభాతవార్త :*

సమాజసేవలో భాగస్వాములు కావడానికి ప్రతీ ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని బాంజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టలగూడెంలో శుక్రవారం వృదులకు కడియం శ్రీహరి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ విద్యార్థులు, అనా థలు, వృద్ధులు పేదవారికోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా చేపడుతామని కడియం తెలిపారు. అర్హులైనవారికి డబుల్‌బెడ్‌రూం, ఆధార్‌కార్డులు, 5లక్షలతో మరు గుదొడ్లు, మూడునెలల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బాంజీపేట గ్రామానికి మహిళా భవనంకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచానచరు. కార్యక్రమంలో సర్పంచ్ గొరిగె భాగ్య, మాజీ ఎంపీటీసీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మారజోడు రాంబాబు, గవ్వాని నాగేశ్వర్‌రావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గొరిగెరవి, ఎంపీటీసీ రచ్చసో మనాథం, నాయకులు శ్రీనివాస్, రమేష్, శ్రవణ్, గట్టేశం, హుస్సేన్, రంగు అంజయ్య, కిరణ్ పాల్గొన్నారు.



# వైఎస్ఆర్, కేసీఆర్ ఇద్దరూ నాకు దేవుళ్లు..

### -ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు30 ప్రభాతవార్త :*

కాంగ్రెస్,టీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గాన్ని ఎక్కువ మొత్తంలో అభివృద్ధి చేసింది తానేనని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శివునిపల్లి అంటే తనకు ఎంతో ఇష్టమని 3.10కోట్ల నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా మోడల్‌స్కూల్, కేజీబీవీ విద్యాలయం, మైనార్టీ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల తన హయాంలో ఏర్పాటు కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆనాడు వైఎస్ఆరన, ఈనాడు కేసీఆర్ ఇదనదరూ తనకు కనబడే దేవుళ్లన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, మాచర్ల గణేష్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, ఎంపీవోసుధీర్‌కుమార్, ఈవో చిరంజీవి, జిల్లానాయకులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనికిలు నిర్వహించాలి

### ..నూతన సంవత్సరం సందర్బంగా స్పెషల్ డ్రైవ్స్
### ..మామునూర్ ఎ.సి.పి ఎ.రమేష్ కుమార్

*వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 30:*

నూతన సంవతన్సరం సందర్బంగా ప్రత్యేక తనికిలు నిర్వహించాలని మామునూర్ ఎ.సి.పి ఎ.నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఐ.పి.ఎస్ అదేశాల మేరకు ఎనూమముల ఇన్సెపెక్టర్ వి.చేరాలు తో సమీక్షించారు. ఆ సందర్బంగా ఎ.సి.పి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్బంగా 31 అర్థరాత్రి వరకు ప్రత్యేక తనికిలు నిర్వహిస్తామని బహిర్గ ప్రదేశాల్లో మత్తు, మద్యం, పార్టీలు, ఆర్ద రాత్రి వరకు మీటింగులు చేసుకోరాదని అన్నారు. అతివేగం ట్రిపుల్ డ్రైవింగ్ జల్సాలకు పాల్పడకూడదని అన్నారు. న్యూయర్ డి.జేలతో న్యూసెన్స్ చేస్తూ ఒక వేలా అలా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ముఖ్యంగా తల్లి దండ్రులు న్యూఇయర్ సందర్బంగా తమ పిల్లలకు అనుమతులు ఇవ్వకూడదని , పిల్లల పై ప్రత్యేక దృషి సారించి నా వారించాలని అన్నారు. ఎక్కడైన స్దానిక ప్రజలకు విగాధం కలిగించేలా అల్లరి మూకలు, మధ్య మత్తులో ఎవరైపా ప్రమత్నిస్తే 100 డయల్ చేయాలని, లేదా స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వలని విజ్ఞప్తి చేశారు. న్యూయర్ వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరువుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలిగాంచ కూడదని సూచించారు.




# నిరుపేద విద్యార్ధినికి అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ చేయూత

### ..50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన అరూరి

*మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30:*

గ్రేటర్ వరంగల్ 43,44 డివిజన్ల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పసునూరి కుమారస్వామి కుమార్తె పసునూరి గ్రీష్మ నిట్ నాగపూర్‌లో బి టెక్ రెండవ సంవత్సరం చదువుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన గ్రీష్మ కళాశాల ఫీజు చెల్లిం చేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను సంప్రదించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అరూరి గట్టుమల్లు ఫౌండెషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్ధి గ్రీష్మకు హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. తన చదువుకు అడిగిన సహాయం అందించిన ఎమ్మెల్యే అరూరి రమేష్ కు విద్యార్ధిని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# యువకులు సన్మార్గంలో నడవాలి

*రఘునాథపల్లి, డిసెంబరు30 ప్రభాతవార్త :*

నేటి యువత పెద్దలపట్ల మర్యాదగా ఉంటూ సన్మార్గంలో నడుచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికల్లో శుక్రవారం పీపుల్స్ యాక్షన్ పర్ రూల్‌హుమెన్స్ రైట్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫాదర్ గంగా రపు అనిల్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బాలల హక్కుల అభివృద్ధి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, దీనికి అనుగుణంగా పిల్లలను తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18సంవత్సరాల వయసు బాలల పరిరక్షణకోసం అనేక కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కొక్కవిద్యార్థికి సంవత్సరానికి రూ.1.20 లక్షలు ఖర్చుచేస్తుందని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, జడ్పీటీసీ బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్,ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ఎస్.అంబేద్కర్, శ్రీలత, సురేష్, మహేష్, ప్రతిభ, సోమనర్సయ్య, మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

*కొత్తగూడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. కొత్తగూడ గిరిజన శ్రమ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు గిరిజన సంక్షేమశాఖ అందించిన స్వెట్టర్లు, దుప్పట్లను ఎమ్మెల్యే శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలి కాలంలో విద్యార్థుల అవసరాలను ధృష్టిలో పెట్టుకొని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ నాణ్యమైన దుప్పట్లు అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా కాలంతో పరుగెత్తాలని, మంచి క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి లక్షణాలను అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు బానోతు విజయరూప్‌సింగ్, సువర్ణపాక సరోజనజగ్గారావు, వైస్‌ఎంపిపి కాడబోయిన జంపయ్య, సర్పంచ్ మల్లెల రణధీర్, సర్పంచ్ ఇరుప రాజేశ్వర్‌రావు, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం రాజమ్మ, వార్డెన్ భాగ్యమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

